
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States



CORPORATE COMMERCE™
College for Practical Exposure
MEC / CEC
B.Com / BBA
Coming soon @ Ameerpet
Beside Sarathi Studios

CA. China Masthan T
www.corporatecommerce.in
94188 66666



సంపుటి : 23 | సంచిక : 270 | ది. 3-1-2025 | విజయవాడ | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## ఏపీ కేబినెట్ నిర్ణయాలు ఇవే..!

- అమరావతిలో రెండు ఇంజినీరింగ్ కాలేజీల నిర్మాణం
- మున్సిపల్ చట్ట సవరణ ఆర్డినెన్స్ కు ఆమోదం
- భవనాలు, లేఅవుట్‌ల అనుమతుల బాధ్యత మున్సిపాలిటీలకు అప్పగింత



**అమరావతి,జనవరి 2 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరుగుతున్న ఏపీ కేబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం లభించింది. రాజధాని అమరావతిలో రెండు ఇంజినీరింగ్ కాలేజీల నిర్మాణంతో పాటు రూ.2,733 కోట్లతో చేపట్టనున్న పనులకు కేబినెట్ ఓకే చెప్పింది. సీఆర్‌డీఏ 44వ సమావేశంలో నిర్ణయించిన రెండు పనులకు కూడా ఆమోదముద్ర వేసింది. మున్సిపల్ చట్టసవరణ ఆర్డినెన్స్‌కు అంగీకారం తెలిపింది. దీంతో భవనాలు, లేఅవుట్‌ల అనుమతుల జారీ బాధ్యత మున్సిపాలిటీలకు కట్టబెట్టినట్లైంది. వెలగపూడిలోని సచివాలయంలో గురువారం ఉదయం 11 గంటలకు కేబినెట్ సమావేశం ప్రారంభమైంది. ఇందులో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు, సీఎస్ విజయానంద్, ప్రభుత్వ సలహాదారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీలో కొత్తగా 19 పోస్టుల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. తిరుపతి ఈఎస్‌ఐ ఆసుపత్రి పడకలను 100కు పెంచాలన్న ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. వీటితో పాటు రామాయపట్నంలో బీపీసీఎల్ రిఫైనరీ, కాకినాడలో గ్రీన్ అమ్మోనియా ప్లాంట్ ఏర్పాటు, ఎస్ఐపీబీ ఆమోదించిన రూ.1,82,162 కోట్ల పెట్టుబడులు, చిత్తూరు జిల్లాలో హోంశాఖ ఐఆర్ బెటాలియన్ ఏర్పాటుకు కేటాయించనున్న స్థలంపై చర్చ జరుగుతోందని సమాచారం.

**సంక్షేమ పథకాల అమలు..** ఏపీ మంత్రివర్గ సమావేశంలో సూపర్ సిక్స్ పథకాల అమలు పైన చర్చ జరిగింది. వచ్చే విద్య సంవత్సరం లోపు తల్లికి వందనం అమలు చేయాలని.. ఇందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని ఆర్థిక - విద్య శాఖను కేబినెట్ ఆదేశించింది. అదే విధంగా వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం లోగా డీఎస్సీ నియామక ప్రక్రియ పూర్తి కావాలని ముఖ్య మంత్రి చంద్రబాబు ఆదేశించారు. అన్నదాత సుఖీభవ పథకం అమలు పైనా చర్చ జరిగింది. వచ్చే నెలలో కేంద్రం పీఎం కిసాన్ నిధులు విడుదల తరువాత వెంటనే అన్నదాత సుఖీభవ నిధులు విడుదల అయ్యేలా కార్యాచరణ సిద్ధం చేయాలని చంద్రబాబు సూచించారు.

## నేరాల నియంత్రణే ప్రభుత్వ లక్ష్యం

- గంజాయి, డ్రగ్స్ సరఫరా చేసే వారిపై ఉక్కుపాదం
- శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు కఠినంగా ఉండాలి
- ప్రొబెషనరీ ఏఎస్పీలు, డీఎస్పీలతో సీఎం చంద్రబాబు





**అమరావతి,జనవరి 2 (వార్తాప్రభ) :** 'నేరాల నియంత్రణే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, గత ఐదేళ్లూ రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయని, మళ్లీ శాంతి భద్రతలను గాడిలో పెట్టాలని శిక్షణ పూర్తిచేసుకున్న ప్రొబెషనరీ ఏఎస్పీలు, డీఎస్పీలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్దేశించారు. శిక్షణ పూర్తి చేసుకుని విధుల్లో చేరేందుకు సిద్ధంగా వున్న ఎస్పీలు, డీఎస్పీలు గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిశారు. వారితో సమావేశంలో మ-ుఖ్యమంత్రి పలు ఆదేశాలు ఇచ్చారు. "గతంలో రౌడీలు రాజకీయ పార్టీల్లోకి వచ్చినా పార్టీలు మద్దతు తెలిపేవి కావు. కానీ నేడు నేరస్తులే రాజకీయ ముసుగు వేసుకున్నారు. మొన్నటివరకు సోషల్ మీడియాలో ప్రత్యర్థులను-వారి కుటుంబ సభ్యులను అసభ్య పదజాలంతో దూషించారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుని ఇప్పుడు నియంత్రిస్తున్నాం. గత ఐదేళ్లలో కొందరు కళింకిత పోలీసు అధికారులు కూడా ఇష్టారీతిన వ్యవహరించి వ్యవస్థకు చెడ్డపేరు తెచ్చారు. పోలీసులను శాంతి భద్రతల కోసం కాకుండా రాజకీయ నేతలపై కక్ష తీర్చుకోవడానికి గత ప్రభుత్వం ఉపయోగించుకుంది. గంజాయి, డ్రగ్స్ రాష్ట్రాన్ని హబ్‌గా మార్చేసింది. రాష్ట్రం నుంచే అన్ని చోట్లకు పంపిణీ జరిగేది. దీంతో నేరాల సంఖ్య పెరిగిపోయింది. గంజాయి, డ్రగ్స్ స్మగ్లింగ్‌కు అడ్డుకట్ట వేయడంపైనా దృష్టిపెట్టాం. మీరు కూడా ఎక్కడా విధుల్లో రాజీ పడొద్దు. గంజాయి రవాణా, బెల్ట్ షాపులు నిర్వహణ, ఇసుక అక్రమంగా తరలించేవారిపై కఠిన చర్యలు తీసుకోండి." అని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

**అసాంఘిక కార్యకలాపాలు కట్టడి చేయండి :** 'సైబర్ నేరగాళ్లు కూడా రానున్న రోజుల్లో మీకు ఒక సవాల్ గా మారతారు. వారికంటే మెరుగ్గా ఆలోచించినప్పుడే నేరాలను అరికట్టగలుగుతారు. నేరస్తులకు మీరు ఎక్కడా అవకాశం ఇవ్వొద్దు. శాంతి భద్రతలు అదుపులో ఉంటేనే రాష్ట్రానికి పెట్టుబడులు, తద్వారా ఉద్యోగాలు వస్తాయి. నా అంచనాలకు అనుగుణంగా మీరు పని చేయాలి. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం ఉండాలి. గతంలో పోలీసులకు టెక్నాలజీని అందుబాటులోకి తెచ్చాం. బాడీ ఓన్ కెమెరాలు, సీసీ కెమెరాలు, వంటి పరికరాలు తెచ్చాం. తద్వారా నేరస్తులను గుర్తించడంతో నేరాల సంఖ్య తగ్గింది. కానీ గత ఐదేళ్లూ వాటిని నిర్వీర్యం చేశారు. మహిళలు, చిన్నారులపై కొందరు మానవత్వం మరిచి అఘాయిత్యాలకు పాల్పడుతున్నారు. అలాంటి వారిపై కఠినంగా వ్యవహరించాలి. అసాంఘిక కార్యకలపాలను కట్టడి చేయాలి' అని సీఎం చంద్రబాబు చెప్పారు.

## విదేశీ పర్యటనకు సీఎం రేవంత్ రెడ్డి

- ఈ నెల 20 నుంచి 24 వరకూ దావోస్‌లో ప్రపంచ ఆర్థిక వేదిక 55వ వార్షిక సదస్సు
- జనవరి 21 నుంచి మూడు రోజుల పాటు దావోస్ సదస్సులో పాల్గొననున్న సీఎం రేవంత్ రెడ్డి
- 15 నుంచి 19 వరకూ ఆస్ట్రేలియాలో సీఎం బృందం పర్యటన
- 19,20 తేదీల్లో సింగపూర్‌లో పారిశ్రామికవేత్తలతో సీఎం భేటీ



**హైదరాబాద్,జనవరి 2 (వార్తాప్రభ) :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 15 నుంచి విదేశీ పర్యటనకు వెళ్లనున్నారు. ఆస్ట్రేలియా, సింగపూర్, స్విట్జర్లాండ్‌లో రేవంత్ బృందం పర్యటించనుంది. స్విట్జర్లాండ్‌లోని దావోస్ వేదికగా ఈ నెల 20 నుంచి 24 వరకు 5 రోజుల పాటు ప్రపంచ ఆర్థిక వేదిక 55వ వార్షిక సదస్సు జరగనుంది. ఈ నేపథ్యంలో జనవరి 21 నుంచి 23 వరకూ సీఎం రేవంత్‌తో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రంజన్, ఇతర ఉన్నతాధికారులు ఆ సదస్సులో పాల్గొననున్నారు. 2024లో దావోస్ పర్యటన సందర్భంగా సుమారు రూ.40వేల కోట్లకుపైగానే పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలను రాష్ట్ర ప్రభుత్వం వేర్వేరు కంపెనీలతో చేసుకుంది. అవి కార్యరూపం దాల్చి వేర్వేరు దశల్లో ఉన్నట్లు పరిశ్రమ వర్గాలు తెలిపారు. ప్రస్తుత దావోస్ పర్యటనలోనూ మరిన్ని పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా సీఎం బృందం ప్రణాళికలను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి దావోస్ పర్యటనకు ముందు ఆస్ట్రేలియా వెళ్లనున్నారు. ముందస్తు షెడ్యూల్ ప్రకారం ఈ నెల 13నే పర్యటనకు ఏర్పాట్లు చేయాలని భావించినా, సంక్రాంతి పండుగ తర్వాత 15న బయలుదేరే ఆలోచన చేస్తున్నారని సమాచారం. సీఎం రేవంత్ ఆస్ట్రేలియా పర్యటనలో ప్రభుత్వ సలహాదారు జితేందర్ రెడ్డి, క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనా రెడ్డి, ఎండీ సోనీ బాల, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ తదితరులు వెళ్లనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆస్ట్రేలియాలో క్వీన్స్‌లాండ్ క్రీడా విశ్వవిద్యాలయాన్ని వీరు పరిశీలిస్తారు. ఆస్ట్రేలియాలో మూడు నాలుగు రోజుల పాటు పర్యటించిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి బృందం జనవరి 19న సింగపూర్‌కు వెళ్లనున్నట్లు తెలుస్తోంది. అక్కడ రెండు రోజుల పాటు షాపింగ్ మాల్స్‌పై క్రీడా ప్రాంగణాల నిర్మాణాలను పరిశీలిస్తారు. సింగపూర్‌లో పారిశ్రామిక వేత్తల సమావేశంలోనూ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు పాల్గొంటారు. అనంతరం దావోస్‌కు చేరుకుని ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో పాల్గొననున్నారు.

## కోటిమంది కార్యకర్తల బీమాకు అవగాహన ఒప్పందం

- యునైటెడ్ ఇండియాతో పార్టీ తరపున లోకేష్ ఎంఓయు
- జనవరి 1నుంచే ఇన్సూరెన్స్ కవర్ అయ్యేలా అగ్రిమెంట్



**అమరావతి,జనవరి 2 (వార్తాప్రభ) :** మరికొద్దిరోజుల్లో సభ్యత్వ నమోదు చారిత్రాత్మక మైలురాయిని చేరుకోబోతున్న నేపథ్యంలో కోటిమంది కార్యకర్తలకు ప్రమాద బీమా కల్పించేలా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఇన్సూరెన్స్ కంపెనీతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. ఉండవల్లి నివాసంలో జరిగిన కార్యక్రమంలో ఈమేరకు మంత్రి లోకేష్, యునైటెడ్ ఇండియా ఇన్స్యూరెన్స్, ప్రొగ్మ్యాటిక్ ఇన్స్యూరెన్స్ బ్రోకింగ్ ప్రతినిధులు ఎంఓయుపై సంతకాలు చేశారు. కోటిమంది కార్యకర్తల కోసం ఒకేమారు ఇన్స్యూరెన్స్ సౌకర్యం కల్పించడం రాజకీయ పార్టీల చరిత్రలో ఇదే ప్రథమం. ఒప్పందం ప్రకారం జనవరి 1, 2025 నుంచి డిసెంబర్ 31,2025వరకు కోటిమంది కార్యకర్తల భీమా కోసం తొలివిడతలో రూ.42కోట్ల రూపాయలు పార్టీ చెల్లించింది. వచ్చే ఏడాది కూడా దాదాపు ఇదే మొత్తంలో ప్రీమియం సొమ్మును పార్టీనే చెల్లిస్తుంది. ఈ ఒప్పందం ప్రకారం కార్యకర్తలకు రూ.5లక్షల ప్రమాద భీమా లభిస్తుంది. కార్యకర్తల సంక్షేమనిధి సారధిగా యువనేత నారా లోకేష్ బాధ్యతలు చేపట్టాక కేడర్ సంక్షేమమే లక్ష్యంగా విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారు. కార్యకర్తల సంక్షేమానికి ఇప్పటి వరకూ రూ.138కోట్లు ఖర్చుచేశారు. గత అరాచక ప్రభుత్వంలో కేసుల్లో ఇరుక్కున్న కేడర్ కోసం న్యాయవిభాగాన్ని ఏర్పాటుచేశారు. వివిధ ప్రమాదాల్లో దెబ్బతిన్న కార్యకర్తలను ఆదుకునేందుకు కేంద్ర కార్యాలయంలో ప్రత్యేక సెల్ ను ఏర్పాటుచేశారు. మృతిచెందిన కార్యకర్తల పిల్లల కోసం హైదరాబాద్ తోపాటు కృష్ణాజిల్లా చల్లిపల్లిలో ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటుచేసి ఉచితంగా విద్యనందిస్తున్నారు. కుటుంబసభ్యుల మాదిరి పార్టీ కేడర్ ను కంటికి రెప్పలా కాపాడుకునేందుకు లోకేష్ చేస్తున్న కృషిపై కార్యకర్తల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

## మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వ్యాన్ ప్రారంభించిన ఉపముఖ్యమంత్రి

- కృష్ణా జిల్లా పరిధిలో ప్రజలకు ఉచితంగా క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు
- ప్రతి మండలంలో మూడు రోజులపాటు సేవలు అందించనున్న మొబైల్ వ్యాన్
- మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి చొరవతో వాహనం ఏర్పాటు





**మంగళగిరి,జనవరి 2 (వార్తాప్రభ) :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృష్ణా జిల్లా పరిధిలో ప్రజలకు సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వ్యాన్ ను గురువారం రాత్రి మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో ప్రారంభించారు. మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు శ్రీ వల్లభనేని బాలశౌరి గారి చొరవతో భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (భెల్) సంస్థ సీఎస్ఆర్ ఫండ్స్ ద్వారా రూ. 2 కోట్ల నిధులతో ఈ వాహనాన్ని ఏర్పాటు చేసింది. ఈ వాహనం కృష్ణా జిల్లా పరిధిలో ఏడు నియోజకవర్గాల్లో ప్రజలకు సేవలు అందించనుంది. మహిళల్లో క్యాన్సర్ లక్షణాలు గుర్తించేందుకు ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా స్క్రీనింగ్ టెస్టులు చేసేందుకు వీలుగా ఏర్పాట్లు ఉన్నాయి. ఈ వాహనంలో ఏడు రకాల పరికరాలు అమర్చారు. వారంలో మూడు రోజులపాటు ఒక మండల పరిధిలోని గ్రామాల్లో సంచరిస్తూ అల్ట్రా సౌండ్, మెమోగ్రామ్, రక్త పరీక్షలు, ఎక్స్ రే, కెమికల్ అనాలసిస్, కొలస్కోపీ వంటి పరీక్షలు ఉచితంగా చేస్తారు. క్యాన్సర్ ను ముందుగానే గుర్తించేందుకు ఈ పరీక్షలు ఉపయోగపడతాయి. ఈ సంచార క్యాన్సర్ స్క్రీనింగ్ వ్యాన్ ద్వారా ఏడాదికి 40 వేల మరణాలు అరికట్టవచ్చని వైద్య నిపుణులు తెలిపారు. సామాజిక బాధ్యతతో ప్రజల కోసం ఈ వాహనాన్ని ఏర్పాటు చేసిన భెల్ కంపెనీ ప్రతినిధులను, చొరవ చూపిన ఎంపీ వల్లభనేని బాలశౌరి ని ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ అభినందించారు. క్యాన్సర్ నిర్ధారణ అయిన వారికి తక్షణం చికిత్స అందించేందుకు ఈ వాహనం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, శాసన మండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్, మచిలీపట్నం పార్లమెంటు పరిధిలోని నియోజకవర్గాల శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ , వర్ల కుమార రాజా, కాగిత కృష్ణప్రసాద్ , వెనిగండ్ల రాము , బోడే ప్రసాద్, యార్లగడ్డ వెంకట్రావు, కృష్ణా జిల్లా కలెక్టర్ డి. కె. బాలాజీ , రాష్ట్ర మెడికల్ డెవలప్మెంట్ సర్వీసెస్ కార్పోరేషన్ చైర్మన్ శ్రీ చిల్లపల్లి శ్రీనివాసరావు, జిల్లా వైద్యాధికారులు, జిల్లా జనసేన నాయకులు పాల్గొన్నారు.

## ఏపీ బీజేపీ అధ్యక్షుడిగా సుజనా చౌదరి !



**విజయవాడ పశ్చిమ, జనవరి 2 (వార్తాప్రభ) :** సుజనా చౌదరిని ఏపీ బీజేపీ అధ్యక్షుడిగా చేయాలని నిర్ణయించుకున్నట్లుగా ఆ పార్టీ హైకమాండ్ నుంచి లీకులు వస్తున్నాయి. ఈ సారి రాయలసీమ రెడ్డి నేతకు అవకాశం ఇవ్వాలని గట్టిగా కొంత మంది లాబీయింగ్ చేస్తున్నారు. ఎప్పుడూ కోస్తా ప్రాంతానికే పదవి ఇస్తున్నారని ప్రాంత సమీకరణాలు కూడా తీసుకు వచ్చారు. అయితే వర్కవుట్ అవుతున్న సూచనలు కనిపించడం లేదు. పురందేశ్వరిని కేంద్ర మంత్రివర్గంలోకి తీసుకుని సుజనా చౌదరికి రాష్ట్ర పగ్గాలు ఇవ్వాలన్న ఆలోచనకు వచ్చినట్లుగా చెబుతున్నారు. బీజేపీకి ఓ అలవాటు ఉంది. రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉంటే..ఆ పార్టీకి అనుకూలంగా ఇంకా చెప్పాలంటే.. ఆ పార్టీ అభిప్రాయం కూడా తీసుకుని అధ్యక్షుడ్ని నియమిస్తారని అంటారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు టీడీపీతో మంచి సంబంధాలు నిర్వహించేవారిని పెట్టేవారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక.. ఆ పార్టీపై విరుచుకుపడుతున్న కన్నాను అప్పటికప్పుడు తొలగించి సోము వీర్రాజుకు ఇచ్చారు. ఆయన ప్రో వైసీపీగా తన బాధ్యతలు నిర్వర్తించారు. ఎన్నికలకు ముందు టీడీపీతో పొత్తు ఖాయం చేసుకునే దశలో పురందేశ్వరిని అధ్యక్షురాలిగా నియమించారు. ఇప్పుడు ఆమెను మార్చాలని అనుకున్నా.. ప్రో వైసీపీ అనే ముద్ర ఉన్న ఎవరినీ ప్రోత్సహించాలని అనుకోవడంలేదు. అందుకే సుజనా చౌదరికి చాన్స్ ఇస్తున్నారని అంటున్నారు. సుజనా చౌదరి ప్రత్యక్ష రాజకీయాల్లోకి ఇటీవలే వచ్చారు. ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచారు. ఆయన స్థాయికి ఎమ్మెల్యే ఏంటి అని అందరూ అనుకున్నారు. కానీ ఆయన మాత్రం తన పని తాను చేసుకున్నారు. బీజేపీ పెద్దలకూ సుజనా చౌదరి అంటే సదభిప్రాయం ఉంది. కానీ ఆయనకు అధ్యక్ష పదవి ఇస్తే సంప్రదాయ బీజేపీ నేతలు ఇంకా ఎక్కువ డిజప్పాయింట్ అవుతారు.

## ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి

- కడప యువతకు నార్కిటిక్ సెంటర్ ఏడిజీ రవికుమార్ పిలుపు




**విశాఖపట్నం,జనవరి 2 (వార్తాప్రభ) :** ప్రశ్నించే తత్వాన్ని కోల్పోతే ఆ ప్రభావం ప్రగతి మీద పడుతుందని 'నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ డైరెక్ట్ టాక్సెస్ కస్టమ్స్ అండ్ నార్కోటిక్ ట్రైనింగ్ సెంటర్' ఎడిషనల్ డైరెక్టర్ జనరల్ ఈ. రవి కిరణ్ అన్నారు. ప్రశ్నించడం అనేది ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని చెప్పారు. క్రిటికల్ థింకింగ్, క్రియేటివిటీ, కమ్యూనికేషన్, కొలాబరేషన్ ఈ నాలుగు సీ లు జీవితాన్ని మారుస్తాయని ఆయన యువతకు పిలుపు నిచ్చారు. నెహ్రూ యువ కేంద్ర (మై భారత్) చేపట్టిన 'అంతర్ జిల్లాల యువ సమ్మేళనం' యూత్ హాస్టల్స్ లో గురువారం ప్రారంభమైంది. కడప జిల్లా నుంచి 27 మంది యువతీ యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించిన సందర్భంగా ఈ.రవి కిరణ్ మాట్లాడుతూ నేటి మానవుడు ప్రకృతిని వినాశనం చేస్తూ ప్రగతికి అవరోధం కలిగిస్తున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రకృతితో కలిసి జీవించి నప్పుడే ప్రగతి సాధ్యమవుతుందని ఆయన అన్నారు. సభకు అధ్యక్షత వహించిన నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ డిప్యూటీ డైరెక్టర్ గొర్లి మహేశ్వరరావు మాట్లాడుతూ ఎన్. వై. కె. దేశవ్యాప్తంగా పలు సమ్మేళనలను నిర్వహిస్తుందన్నారు అందులో భాగంగా కడప నుండి 27 మంది యువతి, యువకులు ఇక్కడికి వచ్చారని తెలిపారు డిసెంబర్ చివరివారంలో విశాఖపట్నం నుండి 27 మంది యువతీ యువకులు కడప వెళ్లారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమం యువత కి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. తూనికలు కొలతలు శాఖ ఉప నియంత్రణ అధికారి థామస్ రవికుమార్ తన ప్రసంగంలో వివిధ శాస్త్రవేత్తలు సాధించిన విజయాలను ప్రస్తావించారు. ప్రతి శాస్త్రవేత్త తన ఆలోచనలను ఉంచి వచ్చినదే ఆధునిక ప్రపంచం సౌకర్యంగా అనుభవిస్తోందని చెప్పారు. మిస్సెస్ ఏ.వి. ఎన్. కళాశాల ప్రిన్సిపల్ ఎం.సింహాద్రి నాయుడు మాట్లాడుతూ ప్రతి ప్రాంతము ఒక్కొక్క సంస్కృతి సంప్రదాయం కలిగి ఉంటుందని వాటిని తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. యువత ఆ దిశగా వెళ్లినప్పుడే ప్రగతికి సాధ్యమవుతుందని చెప్పారు. సెయింట్ జోసెఫ్ ఉమెన్స్ కాలేజ్ ఎన్.ఎస్.ఎస్ ఆఫీసర్ డాక్టర్ కె. మాణిక్య కుమారి మాట్లాడుతూ ఎన్.వై.కే భాగస్వామితో తాము ఎన్నో కార్యక్రమాలు నిర్వహించామని చెప్పారు. ఎన్. వై .కే. కల్పిస్తున్న ఈ అవకాశం యువతకు ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. విశాఖ సంస్కృతి సంప్రదాయాలను కడప యువత తెలుసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ ఇండియా జర్నలిజం స్కూల్ వైస్ చైర్మన్ ఎన్. నాగేశ్వరరావు మాట్లాడుతూ విశాఖపట్నం మినీ భారత్ గా పిలవబడుతుందన్నారు. ఇక్కడ విభిన్న సంస్కృతులు, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు కలిగిన ప్రజలు జీవిస్తున్నారని అవన్నీ తెలుసుకునే అవకాశం రావడం గొప్ప విషయం అన్నారు. విశాఖపట్నం సంప్రదాయాలు వాటి గురించి యువత తెలుసుకోవాలని చెప్పారు. ఆర్.టి.ఐ అమలు కమిటీ సభ్యులు కాంట్రేగుల వెంకటరమణ మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో ఎన్నో సంస్కరణలు అమల్లోకి వచ్చి అన్నారు. అందులో ఆర్టిఏ చట్టం ఒకటని దాని గురించి యువత తెలుసుకోవాలని సూచించారు. అల్లం రాంప్రసాద్ స్వాగతంతో మొదలైన ఈ కార్యక్రమంలో ఎకౌంట్స్ ఆఫీసర్ పృథ్వి, ప్రసన్న, జేమ్స్ జ్ఞాన్ ద్వీప్ పాల్గొన్నారు.

## ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళాకు తెలుగు రాష్ట్రాల నుంచి ప్రత్యేక రైళ్లు



**హైదరాబాద్,జనవరి 2 (వార్తాప్రభ) :** తెలుగు రాష్ట్రాల నుంచి ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళాకు వెళ్లేవారి కోసం రైల్వే శాఖ 26 ప్రత్యేక రైలు సర్వీసులను నడపనున్నట్లు ప్రకటించింది. జనవరి 14 నుంచి 45 రోజుల పాటు ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళా జరగనుంది. ఇందుకోసం ఇప్పటికే ప్ర్యతేక రైళ్లను నడుపుతోన్న రైల్వే శాఖ తాజాగా తెలుగు రాష్ట్రాల నుంచి వెళ్లేవారి కోసం అదనంగా మరో 26 ప్రత్యేక రైలు సర్వీసులను నడపనున్నట్లు ప్రకటించింది. ఏపీలోని గుంటూరు, విజయవాడ, మచిలీపట్నం, కాకినాడ టౌన్, తెలంగాణలోని మౌలాలి జంక్షన్, వికారాబాద్, సికింద్రాబాద్ స్టేషన్ల నుంచి ఈ ప్రత్యేక రైళ్లు వెళ్లనున్నాయి. భక్తుల అవసరాలు, భద్రత కోసం ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తోంది. ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళాలో 45 కోట్లమంది భక్తులు పాల్గొని గంగాస్నానం ఆచరించే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

# ఘనంగా జాగృతి రజితోత్సవ వేడుకలు



**ఉయ్యూరు,జనవరి 2 (వార్తాప్రభ) :** ఉయ్యూరు లో జాగృతి కోపరేటివ్ సొసైటీ లిమిటెడ్ సంస్థ స్థాపించి 25 వసంతాలు సందర్భంగా బుధవారం రాత్రి జాగృతి కార్యాలయంలో రజితోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంస్థ సీఈవో గబ్బిట వెంకటరమణ పర్యవేక్షణలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా యూనివర్సల్ సొసైటీ ఫైర్ ఆయుర్వేద చైర్మన్ , ఆయుర్వేద వైద్య నిపుణులు డాక్టర్ దీవి చిన్మయ , గౌరవ అతిథిగా ప్రముఖ న్యాయవాది టి.చంటిబాబు హాజరయ్యారు. వేడుకలలో భాగంగా అతిథుల సమక్షంలో సొసైటీ కార్యవర్గ ప్రతినిధులు సభ్యులు కలిసి కేకులు కట్ చేసి ఆనందోత్సాహాలను పంచుకున్నారు. జాగృతి సంస్థ తరఫున అతిథులను కార్యవర్గ ప్రతినిధులను, సీనియర్ సభ్యులను సత్కరించి జ్ఞాపికలను బహూకరించారు. కార్యక్రమంలో జాగృతి కోఆపరేటివ్ సొసైటీ పాలకమండలి అధ్యక్షులు పామర్తి రాజీవి సంఘ పాలకవర్గ సభ్యులు షేక్ ఫజులుల్ మొయిద్, శీలం శ్రీనివాసవావు,కాజ శివయ్య, నగరెడ్డి నాగలక్ష్మి,వీరబోయిన శివప్రసాద్,మోర్ల యోగేశ్వరరావు, జాగృతి ఉద్యోగ సిబ్బంది జి.మహేశ్వరి, పి.శివగంగా , సొసైటీ సభ్యులు భరత్ సాయి గ్రాఫిక్స్ అధినేత దినవహి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఏపీ ఎన్‌జీజీవో నేతలు

**అమరావతి, జనవరి 2 (వార్తాప్రభ) :** నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకొని ఏపీ ఎన్‌జీజీవో నూతన నాయకత్వంలో ఏపీ ఎన్‌జీజీవో నేతలు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు అందజేశారు. నూతన సంవత్సరంలో విజన్ ఉన్న సీఎం నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, ఇందుకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు అన్నివిధాలుగా సహకరించేందుకు ముందుంటారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఉద్యోగుల్లో నూతన ఉత్సాహాన్ని, ఆశలను నింపిందని అన్నారు. ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ డీఏలు, జీపీఎఫ్, ఏపీజీఎల్ఐ, సరెండర్ లీవ్ బకాయిలతో పాటు .. పీఆర్‌సీ కమిషన్‌ను నియమించాలని,70 ఏళ్ల అంతకంటే ఎక్కువ వయసు గల పెన్షనర్లు,ఫ్యామిలీ పెన్షనర్లకు రివైజ్డ్ అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్ మంజూరు చేయాలని,ఏపీ ప్రభుత్వరంగ ఉద్యోగుల పదవీ విరమణ వయసును 60 నుంచి 62 సంవత్సరాలుగా పొడిగించాలని, ఆంధ్రప్రదేశ్ గురుకులాస్ (సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్స్) ఉద్యోగులకు పదవీ విరమణ



వయసును 60 నుంచి 62 ఏళ్లకు పొడిగించాలని, కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, 2004, సెప్టెంబర్ 1కు ముందు నోటిఫికేషన్ లో సెలెక్ట్ అయిన ఉద్యోగస్తులందరినీ పాత పెన్షన్ విధానమునకు తీసుకురావాలని, ఇటీవల తెలంగాణ హైకోర్టు ఆదేశాల మేరకు తొలగించిన వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఎంపీహెచ్ఏ సిబ్బందిని తిరిగి విధులలోకి చేర్చుకోవాలని, జీపీఎస్ గెజిట్ నిలుపుదల వంటి అంశాలపై నాయకులు ముఖ్యమంత్రి వినతిపత్రం అందజేశారు. ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపినవారిలో ఏపీజెఏసి చైర్మన్, ఏపీఎన్జీజీవో రాష్ట్ర అధ్యక్షులు కేవీ శివారెడ్డి, రాష్ట్ర ఏపీ జేఏసీ సెక్రటరీ జనరల్ కేవీఎస్ ప్రసాద్, ఎన్.జి.జి. ఓ .సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. విద్యా సాగర్, యూటీఎఫ్ నాయకులు ఎన్.వెంకటేశ్వర్లు, ఏపీటీఎఫ్ అధ్యక్షురాలు సీహెచ్ మంజుల, ఉపాధ్యక్షులు కోనంకి అశోక్ కుమార్, ఏపీ పీటీడీ (ఎన్ఎంయు) అధ్యక్షులు రమణారెడ్డి, ఏపీఎన్జీజీవో సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి సీహెచ్ పురుషోత్తం నాయుడు, రాష్ట్ర సహాధ్యక్షులు వి.దస్తగిరి రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు డీవీ రమణ, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కె.జగదీశ్వరరావు, పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు చౌదగిరి శ్రీనివాసరావు, గుంటూరు జిల్లా అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాస్ రావు, కడప జిల్లా అధ్యక్షులు పి. శ్రీనివాసులు, పశ్చిమ కృష్ణ కార్యదర్శి డి. సత్యనారాయణ రెడ్డి, ఆర్ఎస్.హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సత్యప్రభకు శుభాకాంక్షలు





**ప్రత్తిపాడు,జనవరి 2 (వార్తాప్రభ) :** ప్రత్తిపాడు శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభ ను తన నివాసం నందు కలిసి శుభాకాంక్షలు తెలిపిన తుని ఏరియా హాస్పిటల్ చీఫ్ సూపరింటెండెంట్ ,డిసి హెచ్ ఎస్ డాక్టర్ స్వప్న పెద్దాపురం డి.వై.ఈ.వో ఈరంకి ప్రభాకర శర్మ ప్రత్తిపాడు ఎం.ఈ ఓ రాజబాబు తదితరులు.

# గ్రామీణ సాంప్రదాయ క్రీడ పోటీలు నిర్వహించిన జగ్గంపేట సర్కిల్ పోలీసు

- ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ,డీఎస్పీ శ్రీహరి రాజు



**జగ్గంపేట,జనవరి 2 (వార్తాప్రభ) :** కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు స్థానిక గోకవరం రోడ్డులో గల డిగ్రీ కళాశాల ప్రాంగణంలో జగ్గంపేట సిఐ వైఆర్కే శ్రీనివాస్ ఆధ్వర్యంలో జగ్గంపేట, గండేపల్లి, కిర్లంపూడి ఎస్సైలు రఘు నాథరావు,శివ నాగబాబు,సతీష్ నేతృత్వంలో నిర్వహించిన గ్రామీణ సాంప్రదాయ క్రీడ పోటీలను జగ్గంపేట శాసనసభ్యులు,టీటీడీ పాలకమండల సభ్యులు జ్యోతుల నెహ్రూ, పెద్దాపురం ఎస్డీపీవో శ్రీహరి రాజు ముఖ్య అతిథిగాలు హాజరై పోటీలను ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి శాంతి కపోతాలను గాలిలోకి ఎగరవేశారు. ఎస్డీపీవో మాట్లాడుతూ 2025, నూతన సంవత్సరం,సంక్రాంతి సందర్భంగా ఇంత పెద్ద ఎత్తున గ్రామీణ క్రీడా పోటీలను ఏర్పాటుచేసిన సిఐ, ఎస్సైలను అభినందించారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ గ్రామీణ సాంప్రదాయ క్రీడలు కనుమరుగవుతున్న తరుణంలో ప్రభుత్వ సూచనలతో జగ్గంపేట సీఐ,ఎస్ఐ లను ఆయన అభినందించారు. క్రీడా పోటీలకు ఓటమి ఉండదని ఒకసారి విజయం సాధించడం మరోసారి అపజయం పొందడం పరిపాటి అని అది నిజ జీవితంలో కూడా వర్తిస్తుందని ఓటమి చెందిన మరోసారి మళ్లీ విజయంతో ముందుకు సాగుతామని అన్నారు. ప్రతి ఒక్కరు గ్రామీణ సాంప్రదాయ క్రీడలను ప్రోత్సహించాలని సంక్రాంతి సందర్భంలో జూదాలు,కోడి పందాలు ప్రోత్సహించకుండా ఇంతటి చక్కటి వాతావరణంలో 6 రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని అన్నారు. అదేవిధంగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ హెల్మెట్,సీటు బెల్టు,రాంగ్ రూట్ డ్రైవింగ్ చేయకుండా ప్రాణాలను కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్, ఎంపీపీ తోట రవి, అత్తులూరి నాగబాబు, ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, పోతుల మోహనరావు, కందుల చిట్టిబాబు, చదరం చంటి బాబు, జీను మణిబాబు, అడబాల వెంకటేశ్వరరావు, సిడిపిఓ పూర్ణిమ, సర్పంచులు అడబాల రామాంజనేయులు, బుసాల విష్ణు, ఇతర నియోజక వర్గ ప్రముఖులు,ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ లు ఉపాధ్యాయులు, విద్యార్థినీ,విద్యార్థులు, వివిధ పార్టీల నాయకులు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# త్రాగునీటి సరఫరా సమస్య పరిష్కారం కోసం గ్రామస్తుల విన్నపం..



**పెనుగంచిప్రోలు,జనవరి 2 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలం లోని తోటచర్ల గ్రామంలో గ్రామ రెవిన్యూ సదస్సును మండల తహసీల్దార్ శాంతి లక్ష్మి అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ రెవిన్యూ సదస్సు లో పలువురు వివిధ రెవిన్యూ సంబంధ సమస్యలు పరిష్కారం కోసం అర్జీలును లబ్ధిదారులు అంద జేశారు.మండల తహసీల్దార్ శాంతి లక్ష్మి కీ గ్రామస్తులు త్రాగునీరు సరఫరా గత కొన్ని సంవత్సరాలుగా సక్రమంగా కావడంలేదని, ఎర్రరంగు నీళ్ల వస్తున్నాయని , త్రాగునీటి సమస్య ను పరిష్కరించమని విన్నవించుకున్నారు. తహసీల్దార్ శాంతి లక్ష్మి వెంటనే గ్రామస్తులు వినతిని సంబందిత అధికారికి తెలియపరచగా, అధికారులు పరిశీలనకు రానున్నట్లు తెలుపగా, ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలనకు వచ్చు సమయంలో సమాచారం ఇవ్వవలసినదిగా తెలియచేసారు.ఈ కార్యక్రమంలో డిప్యూటి తహసీల్దార్ భాస్కర రావు, ఆర్ ఐ సలీమ్, వి ఆర్ వో లివింగ్ స్టోన్ ,రైతులు పాల్గొన్నారు. అలాగే రెవిన్యూ సదస్సు కు విస్తీర్ణం తగ్గిందని 10, వ్యవసాయేతర భూమి వ్యవసాయ భూమిగా నమోదు అయిన్నట్లు 3 అర్జీలు అందాయని తెలిపారు.

# రబీ సీజన్ వ్యవసాయ పనులపై ఎంపీఈవొ లకు శిక్షణ





**మైలవరం,జనవరి 2 (వార్తాప్రభ) :** స్థానిక రైతు సేవా కేంద్రంలో మైలవరం డివిజన్ గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులు మరియు ఎంపీఈవొ లకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వనరుల కేంద్రం డి డి ఏ టి.మాధవిలత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ అయిపోయి రబీ సీజను వ్యవసాయ పనులకు రైతులు సమాయత్తం అవుతున్నారని,ఈ క్రమంలో నేలలో సేంద్రియకర్బనం పెంచుకునేలా రైతులకు సాంకేతిక సూచనలు సలహాలు ఇవ్వాలని సూచించారు.రబీ ఈ -పంట కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయలన్నారు.అలాగే రైతులకు ఆరుతడి పంటలపై అవగాహన కల్పించాలన్నారు. అనంతరం ఆమె మొక్కజొన్న పంటను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మైలవరం సహాయ వ్యవసాయ సంచాలకులు యమ్. శ్రీనివాసరావు, AO ఇబ్రహీంపట్నం మండల వ్యవసాయ అధికారి డి.శైలజ, ఏడి (టెక్నికల్ ) ఆర్.వాసుదేవ్, ఏఈవొ లు పాల్గొన్నారు.

# సీనియర్ ఐపీఎస్ గా ఎస్పీకి పదోన్నతి



**కాకినాడ,జనవరి 2 (వార్తాప్రభ) :** కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సీనియర్ ఐపీఎస్ గా పదోన్నతి పొందారు.కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు (ఎస్ ఎస్ఎస్ పి) గా పదోన్నతి ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. ఈయన 2012 ఐపీఎస్ బ్యాచ్ కు చెందినవారు.గతంలో అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు ఆపరేషన్స్ విజయనగరం, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు చిత్తూరు జిల్లా,సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు రైల్వేస్ గుంతకల్, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీసు విజయవాడ సిటీ,5వ బెటాలియన్ ఏపీఎస్పీ కమాండెంట్ విజయనగరం, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ పార్వతీపురం మన్యం జిల్లాలో పని చేసారు.కాకినాడ జిల్లా ఎస్పీగా 2024 జూలై 17 నుండి పనిచేయుచున్నారు.పదోన్నతి పొందిన ఎస్పీ విక్రాంత్ పాటిల్ ను పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది అభినందించారు.

# క్యాలెండర్ ను ఆవిష్కరించిన ముఖ్య మంత్రి



**విజయవాడ,జనవరి 2 (వార్తాప్రభ) :** డెమొక్రటిక్ పి.ఆర్.టి.యు ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సర డైరీ మరియు క్యాలెండర్ ను ఈరోజు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి విద్యా ప్రమాణాల అభ్యున్నతికి ప్రభుత్వ విద్యా పథకాలు పేద విద్యార్థులకు చేరే విధంగా ఉపాధ్యాయులు ఉపాధ్యాయ సంఘాలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డెమొక్రటిక్ పి. .ఆర్.టి.యు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ డి.శ్రీను. ప్రధాన కార్యదర్శి ఈ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నీటి సంఘం మాజీ అధ్యక్షులు కాకాని గోపయ్య ఆకస్మిక మృతి..



**పెనుగంచిప్రోలు, జనవరి 2 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలం పెనుగంచిప్రోలు గ్రామానికి చెందిన మాజీ నీటి సంఘ అధ్యక్షుడు కాకాని గోపయ్య ఆకస్మిక మరణాన్ని చింతిస్తూ గురువారం వారి స్వగృహానికి వెళ్లిపార్థికదేహాన్ని సందర్శించి పూలమాలవేసి జగ్గయ్యపేట నియోజకవర్గ వై సి పి పార్టీ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మార్కపుడి గాంధీ, ఎంపీటీసీ కాకాని స్రవంతి-కాకాని హరి, విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థాన డైరెక్టర్ నంబూరి రవి, మాజీ సొసైటీ అధ్యక్షులు మావిడి అప్పారావు, మెట్టు ఏడుకొండలు, తదితర స్థానిక నాయకులు కూడా పాల్గొని నివాళులు అర్పించారు.

# సాధన హై స్కూల్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే కొండబాబు



**కాకినాడ,జనవరి 2 (వార్తాప్రభ) :** స్థానిక జగన్నాధపురం ఎంఎల్ఏ కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే కొండబాబు చేతుల మీదుగా కాకినాడ సాధన హై స్కూల్ 2025 నూతన సంవత్సర క్యాలెండరును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ. ఏకాగ్రత, విజన్ కలిగి ఉండాలన్నారు. ఈ పోటీ ప్రపంచంలో చదువుతోపాటు క్రీడలు ఇతర రంగాల్లో కూడా ప్రావీణ్యం సంపాదించినట్లయితే జీవితంలో ఎంచుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి మార్గం సుఖమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో సాధన హై స్కూలు కరస్పాండెంట్ ఎస్. వి. మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు డిసి తొలి సమావేశం



**పెడన,జనవరి 2 (వార్తాప్రభ) :** ఇరిగేషన్ డి ఈ ఆఫీస్ నందు డిస్ట్రిబ్యూటరీ కమిటీ సమావేశం గురువారం కార్యాలయం లో నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో పాల్గొన్న డిసి చైర్మన్ పోతన స్వామి మాట్లాడుతూ పంట కాలువలు కాలువల్లో మురుగు తీసి సకాలంలో రైతులకు నీళ్ల అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులనుఆదేశించారు.రైతు సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని డిసి చైర్మన్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిసి వైస్ చైర్మన్ శయిన శివయ్య ఇరిగేషన్ ఏఈలు సాదిక్ హరీష్ డ్రైనేజీ ఏఈలు కరీం నాగేశ్వరరావు నీటి సంఘం అధ్యక్షులు పాల్గొన్నారు.

# సాయిబాబా వారి ఆలయం లో నూతన సంవత్సర వేడుకలు



**హనుమాన్ జంక్షన్,జనవరి 2 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా బాపులపాడు మండలం వీరవల్లి షిరిడి సాయిబాబా వారి ఆలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించరు. బాబా వారి సన్నిధిలో సంకీర్తన నిర్వహించి కేక్ కట్ చేసి 108 లడ్డూలతో బాబా వారి అష్టోత్తరం నిర్వహించి విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు. ఈ పూజలలో కోడే బోయిన బాబి, రావి ఈశ్వర్, తవ్వ ఆదిలక్ష్మి, లంక పద్మశ్రీ, మాచినేని సాయి కృష్ణ, బుగ్గ శివకుమార్, బరగర వెంకటరమణ, వి సాయి, కృష్ణ, జంపాల సుబ్బారావు, తదితరభక్తులు పాల్గొన్నారు.

# రూ.14 లక్షల సిఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన రూరల్ పంతం నానాజీ



**కాకినాడ రూరల్,జనవరి 2 (వార్తాప్రభ) :** గొడారిగుంటలో గల కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ కార్యాలయం వద్ద రూరల్ నియోజకవర్గం పరిధిలో సుమారు 14 మందికి రూ.14 లక్షల 5 వేల 479లు ముఖ్య మంత్రి సహాయనిధి ద్వారా మంజూరు అయిన చెక్కులను కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ చేతుల మీదుగా లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా పంతం నానాజీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలు అభివృధికి పెద్ద పీట వేస్తూ,ఆర్థిక భారంతో ఉన్న ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా సహాయం అందిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోనే మంచి స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఎనికేపాడులో రాబోతుంది

- గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయం ఎదురుగా ఉన్న 15 ఎకరాల స్థలంలో హైటెక్స్ లాంటి కన్వెన్షన్ సెంటర్ నిర్మాణానికి ప్రతిపాదనలు సీఎం దృష్టికి తీసుకువెళ్లాలి
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్



**గన్నవరం,జనవరి 2 (వార్తాప్రభ) :** కోల్ ఇండియా ఛైర్మెన్ పోలవరపు ప్రసాద్ సహకారంతో, రోటరీ క్లబ్ ఆఫ్ గన్నవరం ఆధ్వర్యంలో జీవి రామారావు సారధ్యంలో 27 స్పీడ్ కమర్షియల్ కుట్టు మిషన్లు పంపిణి కార్యక్రమం విజయవాడ రూరల్ మండలం ప్రసాదంపాడులోని టీడీపీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం నియోజకవర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకటరావు ముఖ్య అతిథిగా విచ్చేసారు. లబ్దిదారులకు కుట్టు మిషన్లు, సర్టిఫికెట్ లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒక్కో హై స్పీడ్ కమర్షియల్ కుట్టుమిషన్ దాదాపుగా 35 వేల విలువ చేస్తుందని, దాదాపు తొమ్మిదిన్నర లక్షల విలువగల 27 కుట్టుమిషన్లను సిఎస్ఆర్ నిధుల నుంచి ఇచ్చినందుకు పోలవరపు ప్రసాద్ కు కృతజ్ఞతలు తెలిపారు. నాలుగు దశాబ్దాల క్రితం కోల్ ఇండియాకు ఛైర్మెన్ గా ఒక తెలుగు వారు ఉన్నారని, ఇప్పుడు మళ్ళీ పోలవరపు ప్రసాద్ ఛైర్మెన్ గా ఉన్నారని తెలిపారు. ఆయన హయాంలో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సి .ఎస్.ఆర్. నిధులు కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎనికేపాడులో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నిర్మాణానికి సహకరించాలని కోరారు . గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయం ఎదురుగా ఉన్న 15 ఎకరాల ప్రభుత్వ భూమిలో హైటెక్స్ లాంటి కన్వెన్షన్ సెంటర్, రూమ్స్ కట్టించే ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. దీని ఆవశ్యకతను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లానని తెలిపారు. ఎనికేపాడు లోని ఎన్టీఆర్ విగ్రహం వెనుక ఉన్న ఇరిగేషన్ స్థలంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ కు నిధులు కేటాయించాలని సీఈఓ శివశంకర్ ను కోరినట్లు తెలిపారు. రాష్ట్రంలోనే మంచి స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఎనికేపాడులో రాబోతోందని అన్నారు. ఎనికేపాడులోని ఎకరంన్నర స్థలంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ భవన నిర్మాణం త్వరలోనే చేయనున్నట్లు చెప్పారు. గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయం ఎదురుగా ఉన్న 15 ఎకరాల స్థలంలో హైటెక్స్ లాంటి కన్వెన్షన్ సెంటర్ నిర్మాణానికి ప్రతిపాదనలు సీఎం దృష్టికి తీసుకువెళ్లినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో స్మార్ట్ ఆంధ్ర ప్రదేశ్ ఫౌండేషన్ సీఈఓ శివశంకరరావు , ప్రోగ్రాం చైర్మన్ రావూరి సుబ్బారావు , రోటరీ క్లబ్ నిర్వాహకులు టి ఎస్ ఆర్ కే ప్రసాద్ జీవి రవిబాబు , విజయ భూషణ్ కుమార్ , గన్నె వెంకట్రావు , గన్నె సీతారామారావు , సురేష్ బాబు , విజయవాడ రూరల్ మండల అధ్యక్షులు గోద్దల్ల చిన్న రామారావు , నాయకులు గూడవల్లి నరసింహారావు , కొల్లా ఆనంద్ దాసరి మహేష్ , దాసరి సాయి , రామారావు , గుజ్జర్లపూడి బాబురావు , కోనేరు సందీప్, సాంబూ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీజేఏ క్యాలెండర్ ఆవిష్కరించిన కలెక్టరు షాన్ మోహన్



**కాకినాడ,జనవరి 2 (వార్తాప్రభ) :** ఏపీజేఏ కాకినాడ జిల్లా టేబుల్ క్యాలెండర్-2025ని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ కాకినాడ కార్యాలయంలో ప్రారంభించారు. అధ్యక్షులు ఎం. జగన్నాధం,సెక్రటరీ శ్రీ జ్యోతుల రాంబాబు, అసోసియేట్ ప్రెసిడెంట్ డి.ఆసన్ రతన్ రాజు, సంయుక్త కార్యదర్శి భష్మ ప్రకాష్, ఉపాధ్యక్షులు డా.వెంకటేశ్వర్లు, సి.శ్రీనివాస్,తేజ,టౌన్ ప్రెసిడెంట్ సతీష్, ప్రభారాణి తదితరులు పాల్గొన్నారు.



ప్రముఖ హై కోర్టు సీనియర్ అడ్వకేట్,బి.సి.యాదవ పెద్దలు సి శ్రీనివాస బాబా ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్ ,విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముప్పసాని రామకృష్ణ, హైకోర్టు న్యాయవాదులు డొక్కు కోటేశ్వరరావు, అనిల్, పారిశ్రామికవేత్త మందాల సూర్యనారాయణ

-విజయవాడ,జనవరి 2 (వార్తాప్రభ) :

## కే.యం. ప్రతాప్ కు నూతన సం. శుభాకాంక్షలు తెలిపిన మహిళా కాంగ్రెస్ నేత ఆర్. లక్ష్మి



**కుత్బుల్లాపూర్ జనవరి 2 (వార్తాప్రభ) :** నూతన సంవత్సరం సందర్భంగా, రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కె.యం.ప్రతాప్ ను గురువారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఆర్.లక్ష్మి, కుత్బుల్లాపూర్ నియోజక కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ చైర్మన్ జలీల్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ బాబు మియా మర్యాదపూర్వ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మాద రమేష్, లక్ష్మణ్, ఉల్ఫీ వెంకటేష్, ఎల్లమొల్ల సుధాకర్ గౌడ్, జిట్టా రామేశ్వర్ రెడ్డి, ఊరెడి మల్లికార్జున్,అంజి, జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ రమ్య, 129 డివిజన్ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు అమ్మాజీ, మాజీ వార్డ్ సభ్యురాలు సరస్వతి, మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాళ్లు దేవ కరుణ, ఉండ్రు శాంత, శోభారాణి కుత్బుల్లాపూర్ సర్కిల్ - 25 ఎస్.ఎఫ్.ఏలు. తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నూతన సం. శుభాకాంక్షలు తెలిపిన కుమార్ యాదవ్



**కూకట్ పల్లి, జనవరి2(వార్తాప్రభ):**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నీ బుధవారం జూబ్లీహిల్స్ లోనీ వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర 2025 శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుమార్ యాదవ్. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలలోకి తీసుకెళితే గొప్ప ఆదరణ లభిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏక్ నాథ్ దున్గే తదితరులు ఉన్నారు.

## ట్రావెల్ రంగంలో అపార సేవలు అందిస్తున్న ఆర్వి టూర్స్ అండ్ ట్రావెల్స్




**కూకట్ పల్లి, జనవరి2(వార్తాప్రభ):**ట్రావెల్ ఎక్స్పో-2025 మెగా మేళాను 16 డిసెంబర్ 2024 నుండి 31 జనవరి 2025 వరకు హైదరాబాద్ ,బెంగుళూరు,విజయవాడ ,విశాఖపట్నం ,తిరుపతి ,కరీంనగర్ , ప్రొద్దుటూరులో దాదాపు 45 రోజులపాటు నిర్వహించనున్న ఈ మేళాలో కష్టమర్లకు అతి తక్కువ ధరలలో దాదాపు వందకు పైగా దేశీయ- విదేశీయ టూర్లపై బంపర్ ఆఫర్లను ప్రకటించింది .అంతే కాకుండా ఎక్స్పోలో ముందుగా టూర్ బుక్ చేసుకున్నవారికి లక్కీడిప్ ద్వారా పదిమంది విజేతలను కూడా ప్రకటించి ఉచిత టూర్లను అందించనున్నట్లు సంస్థ అధినేత ఆర్.వి రమణ తెలిపారు. కష్టమర్ల కోసం సరికొత్త డిజైన్ చేసిన దేశీయ టూర్ ప్యాకేజీల పై 10% తగ్గింపు, అంతర్జాతీయ టూర్ ప్యాకేజీలపై 5% భారీ డిస్కౌంట్స్ కల్పిస్తుంది .లక్కీ డిప్ విజేతలకు 1 వ బహుమతి:యూరప్ టూర్ , 2 బహుమతి : దుబాయ్ టూర్,3 బహుమతి : శ్రీలంక టూర్ , 4 బహుమతి :బ్యాంకాక్ టూర్ ,5 బహుమతి :శ్రీనగర్ టూర్ , 6 బహుమతి : చార్ధామ్ టూర్ ,7 బహుమతి : తమిళనాడు టూర్, 8 వ బహుమతి : కర్ణాటక టూర్ ,9వ బహుమతి : ఒరిస్సా టూర్ ,10 వ బహుమతి : కాశీ - అయోధ్య ..టూర్లను బహుమతిగా అందించనున్నారు .2025 లో వచ్చే మహాకుంభమేళా , సరస్వతీ పుష్కరాలను యాత్రికులు సౌకర్యవంతంగా చేసుకునేలా అద్భుత ఏర్పాట్లతో అందరికి అందుబాటులో ఉండే ధరలలో టూర్ ప్యాకేజీలను సిద్ధం చేశామని ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరని తెలిపారు .దేశంలో ఎవ్వరు ఇవ్వలేని విధంగా సామాన్యుడికి సైతం అందుబాటులో ఉండేలా ప్రతి ఒక్కరు కాశీ -అయోధ్య యాత్ర దర్శన భాగ్యాన్ని పొందాలనే సదుద్దేశంతో ఈ ఎక్స్పో లో స్పెషల్ డిస్కౌంట్ ఆఫర్లను కలిపిస్తున్నామని తెలిపారు .కాశీ- అయోధ్య 3 నైట్స్ 4 డేస్ యాత్ర కేవలం 19 ,999 రూపాయలకే విమానంలో వెళ్లి వచ్చేలా,అలాగే దేశీయ టూర్ బడ్జెట్లో విదేశి టూర్ ను అందించాలన్న సంకల్పంతో బ్యాంకాక్ - పట్టాయ 4 నైట్స్ 5 డేస్ టూర్ కేవలం 33,999 రూ.కు మాత్రమే అందిస్తున్నారు . కావున ఈ ఎక్స్పో కు ప్రతి ఒక్కరు విచ్చేసి ఈ అద్భుత అవకాశాన్ని తప్పక సద్వినియోగం చేసుకోగలరని సంస్థ అధినేత ఆర్.వి రమణ కోరారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

**కామారెడ్డి,జనవరి 02. (వార్తాప్రభ)**కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలంలోని జంగంపల్లి గ్రామంలో కల జ్యోతిబాపూలే పాఠశాలను బిక్కనూ ర్ తాసిల్దార్ శివప్రసాద్ సందర్శిం చారు. హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని తహసిల్దార్ ఆదేశించారు. పాఠశాలలో గల వంట సామాగ్రి తో పాటు కూరగాయలను పరిశీలించి అనంతరం స్టూడెంట్స్ తో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.

# సౌకర్యాలు, సదుపాయాలు కల్పన ప్రజాపాలన లక్ష్యం!!

● అభివృద్ధి పనులతో ఆదర్శంగా రామగుండం డివిజన్లు ● ప్రతి డివిజనుకు రోడ్లు, లైటింగ్, డ్రైనేజ్ వ్యవస్థ, తాగునీరు ● గత పాలకుల నిర్లక్ష్యంతో కుంటుపడిన అభివృద్ధి ● రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్





**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 2 (వార్తాప్రభ ప్రతినిధి)**ప్రజలకు సౌకర్యాలు, సదుపాయాలు కల్పన ప్రజాపాలన లక్ష్యం అని అన్నారు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్. ఈ మేరకు గురువారం రామగుండం నగరపాలక సంస్థ ఆరవ డివిజన్ సప్తగిరి కాలనీ పరిధిలో కోటి 20 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు, కోటి 30 లక్షల రూపాయలతో ఓపెన్ డ్రైనేజీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ..... అభివృద్ధి పనులతో ఆదర్శంగా రామగుండం డివిజన్లను తీర్చిదిద్దుతున్నామని అన్నారు. ప్రతి డివిజనుకు రోడ్లు, లైటింగ్, డ్రైనేజీ సిస్టం, తాగునీరు వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నామన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో అభివృద్ధిలో కుంటు పడిన డివిజన్లను కోట్ల రూపాయల నిధులతో మౌలిక వసతుల కల్పన ధ్యేయంగా అభివృద్ధి పనులను కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ప్రతి అర్హునికి సంక్షేమ పథకాలు అందిస్తామని, అవినీతిని రూపుమాపుతామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డివిజన్ ప్రజలకు హామీ ఇచ్చారు.

# ఆపరేషన్ స్మైల్ విజయవంతం చేయాలి!!

● హెల్ప్ లైన్ 1098, 112 నెంబర్లపై ప్రచారం నిర్వహించాలి ● జాయింట్ ఆపరేషనుతో బాల కార్మిక వ్యవస్థను రూపుమాపుదాం ● దర్పణ్ యాప్ ద్వారా తప్పిపోయిన పిల్లల్ని గుర్తించాలి ● రామగుండం సీపీ ఎం.శ్రీనివాస్





**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 2 (వార్తాప్రభ ప్రతినిధి)**ఆపరేషన్ స్మైల్ -11 విజయవంతం చేయాలి అని అన్నారు రామగుండం సీపీ ఎం.శ్రీనివాస్. ఈ మేరకు గురువారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంతో సీపీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలను చేశారు కమిషనర్ ఆఫ్ పోలీస్. జాయింట్ ఆపరేషనుతో బాల కార్మిక వ్యవస్థను రూపుమాపుదాం అని సూచించారు. దర్పణ్ యాప్ ద్వారా తప్పిపోయిన పిల్లల్ని గుర్తించాలి అని అన్నారు. చైల్డ్ హెల్ప్ లైన్ 1098, 112 నెంబర్లపై ప్రచారం నిర్వహించాలి అని అన్నారు. క్షణికావేశంలో తల్లిదండ్రులకు దూరమవుతున్న పిల్లలను అవకాశవాదంతో అక్కున చేర్చుకుని ప్రమాదకర పనులకు వాడుకుంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి ఒక్క అధికారి సైతం ముగ్గురు పిల్లల్ని రెస్క్యూ చేసే విధంగా డ్యూటీ చేయాలన్నారు. ఇటుక బట్టీలు, వివిధ రకాల పరిశ్రమలు, రైల్వేస్టేషన్లు, బస్ స్టేషన్లు, ట్రాఫిక్ జంక్షన్లు క్షుణంగా పరిశీలించి పిల్లల జాడ కనుక్కోవాలి అన్నారు. సమీక్ష సమావేశంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, ఏసిపి మల్లారెడ్డి, ఇన్స్పెక్టర్ రమేష్ బాబు, ఎస్సైలు రాజేష్, శైలజ, లచ్చన్న, శరణ్య, సిడబ్ల్యుసి చైర్మన్ శ్రీధర్, డిఎంహెచ్వో అన్న ప్రసన్నకుమారి, లేబర్ ఆఫీసర్ హేమలత, సత్యనారాయణ, డిసిపిఓ కమలాకర్, ఆనంద్ పిఓ జితేందర్, లీగల్ ప్రొబేషనరీ ఆఫీసర్ రజిత, చైల్డ్ లైన్ ఆఫీసర్ ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ వచ్చింది.... గబ్బు పోయింది!!

● ప్రజా సమస్యలపై నో కాంప్రమైజ్ ● డివిజన్ ప్రజా ప్రతినిధిగా పరిష్కారమే ధ్యేయం ● 20వ డివిజన్ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్



**పెద్దపల్లి/ రామగుండం : జనవరి 2 (వార్తాప్రభ ప్రతినిధి)**ట్రాక్టర్ వచ్చింది గబ్బు పోయింది. రెండు సంవత్సరాల ప్రజా సమస్యకు ఎట్టకేలకు ఉపశమనం అయితే లభించినది. సమస్య పరిష్కారం కోసం ఎదురుచూసిన కళ్ళకు, బాధితులకు న్యాయం చేయాలని పరితపించి చేసిన పోరాటం ఫలించినది. ఏమిటది, ఎక్కడ, ఎలా వివరాల్లోకి వెళితే.... డివిజన్ ప్రజా ప్రతినిధిగా పరిష్కారమే ధ్యేయం అని తెలిపారు రామగుండం నగర పాలక సంస్థ 20వ డివిజన్ కార్పోరేటర్ కన్నూరి సతీష్ కుమార్. సుమారు నాలుగు డివిజన్లకు ఒక ట్రాక్టర్ మాత్రమే కేటాయించడంతో, తరచూ రిపేర్లు వచ్చి సర్వీస్కు పనికిరాని విధంగా తయారైన చెత్త ట్రాక్టర్ సమస్యతో ప్రజలు ఎన్నోసార్లు గబ్బు భరించలేక అవస్థలు పడ్డారని ఆ సమస్యను స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా స్పందించి చెత్తని తరలించుకు వెళ్లడానికి ట్రాక్టర్ ఏర్పాటు చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు కార్పోరేటర్. అయితే ట్రాక్టర్ తో పాటుగా చెత్తను సేకరించడానికి సరిపడా లేబర్లను సైతం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

# కష్టసుఖాల్లో తోడుగా నిలుస్తాం!!

● రామగుండం ప్రజానీకానికి అండగా ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ ● తెలంగాణలో ఆనందంగా వ్యవసాయం చేస్తున్న రైతులు ● మక్కాన్ సింగ్ సేవా సమితి అధ్యక్షురాలు మనాలి రాజ్ ఠాకూర్





**పెద్దపల్లి/ రామగుండం: జనవరి 2 (వార్తాప్రభ ప్రతినిధి)**కష్టసుఖాల్లో తోడుగా నిలుస్తాం అని రైతులకు, రైతు కూలీలకు హామీ ఇచ్చారు మక్కాన్ సింగ్ సేవా సమితి అధ్యక్షురాలు మనాలి రాజ్ ఠాకూర్. ఈ మేరకు మంగళవారం నియోజకవర్గ పరిధిలోని పాలకుర్తి మండలం తక్కలపల్లి, కొత్తపల్లి, కుక్కల గూడూరు గ్రామాల్లో వరి నాట్లు వేస్తున్న రైతులను, రైతు కూలీలను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు మనాలి. ఈ సందర్భంగా మనాలి వారితో మాట్లాడుతూ.... రామగుండం ప్రజానీకానికి అండగా ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ ఉన్నారని తెలిపారు. తెలంగాణలో ఆనందంగా రైతులు వ్యవసాయం చేస్తున్నారని, ముఖ్యమంత్రి మంచి మనసుతో సన్న వడ్లకు క్వింటాలకు 500 రూపాయల బోనస్ అందించారని అన్నారు. నూతన సంవత్సరం ప్రతి ఒక్కరికి విజయం చేకూర్చాలని ఆకాంక్షించారు.

# 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**మల్కాజ్ గిరి జనవరి 2 (వార్తాప్రభ ప్రతినిధి):** సబర్బన్ ట్రైన్ అండ్ బస్ ట్రావెలర్స్ అసోసియేషన్, మల్కాజ్ గిరి రూపొందించిన 2025 క్యాలెండర్ ను సౌత్ సెంట్రల్ రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ ఏ. శ్రీధర్ తమ కార్యాలయంలో ఆవిష్కరించారు. మల్కాజ్ గిరి రైల్వే స్టేషన్ అమృత్ భారత్ స్టేషన్ స్కీం లో భాగంగా పలు అభివృద్ధి పనులు చేపట్టి ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా ఏర్పాట్లు చేస్తున్న అధికారుల కృషి గణనీయమని సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న తమ స్టేషన్ కు లిఫ్టులు, ఎస్కేలేటర్స్ రావడం చాలా సంతోషమని జెడ్ ఆర్ యూ సి సి మెంబర్ నూర్ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైల్వే పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్స్ కే. రాజేష్, అనిల్ కుమార్ తోపాటు ప్రయాణికుల సంఘం ప్రెసిడెంట్ ఏ.వీ. స్వామి , డి ఆర్ యు సీ సీ సభ్యులు పి. భరద్వాజ్, వై. శంకర్ రావు తరితరులు పాల్గొన్నారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

## ఆర్థిక సహాయం అందజేసిన వాకిటి అనంతరెడ్డి



**వలిగొండ: ,జనవరి 2 (వార్తాప్రభ ప్రతినిధి):** మండల పరిధిలోని గోపరాజుపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ భర్త కీర్తిశేషులు నీలం బాబురావు ఇటీవల అకాల మరణం పట్ల యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి గురువారం గోపరాజుపల్లి బాబురావు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మాజీ ఎంపీటీసీ నీలం లలితకు ఆర్థిక సహాయం 5000 రూపాయలు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు సలిగంజి బిక్షపతి,చిల్లరి స్వామి,నలబోలు ధర్మేందర్ వలమల బిక్షపతి,నీలం నరేష్,నీలం సుమన్,కట్ట మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన పార్టీ నాయకులు, అభిమానులు



**కుత్బుల్లాపూర్ జనవరి 2 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే , కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ని గురువారం ఆయన నివాసం వద్ద పలువురు పార్టీ నాయకులు, అభిమానులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో అందరి జీవితాల్లో వెలుగులు నిండాలని.. అలాగే ఉన్నత శిఖరాలకు చేరాలని వారు ఆకాంక్షించారు.

## సీఐ ముత్తు కు నూతన సంవత్సర శుభాకాంక్షల వెల్లువ.




**కూకట్ పల్లి, జనవరి2(వార్తాప్రభ):**2025 నూతన సంవత్సర శుభ సందర్భంగా కూకట్ పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ముత్తును మరియు ఎస్ఐలు రామకృష్ణ,సంజీవ తదితరులను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పురంధర్ రెడ్డి,ఎస్ శ్రీధర్ రావు, ఆర్,ప్రసాద్ శ్రీనివాసరావు, రామరాజు,జి ప్రసాద్,ఎస్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతనోత్సాహంతో ఉత్పత్తి లక్ష్యాల సాధన

**ఆసిఫాబాద్,జనవరి 02 (వార్తాప్రభ):** గురువారం బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం శ్రీనివాస్ గోలేటి జనరల్ మేనేజర్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకలకు ముఖ్య అతిదిగా హాజరై కేక్ కట్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెల్లంపల్లి ఏరియా లో ఇప్పటి వరకు 91 శాతం ఉత్పత్తి సాధించినట్లు చెప్పారు రానున్న 90 రోజుల్లో 100 శాతం ఉత్పత్తి సాధించేందుకు ఉద్యోగులు ఉత్సాహంగా పని చేయాలన్నారు136 ఏళ్ల చరిత్ర ఉన్న సింగరేణి సంస్థను బావి తరాలకు అందించేందుకు ప్రతి ఉద్యోగి కృషి చేయాలన్నారు స్వచ్ఛత లో బెల్లంపల్లి ఏరియా కు ద్వితీయ బహుమతి రావడం అభినందనీయం అన్నారు అనంతరం ఐయిదుగురు ఉద్యోగులకు ఉద్యోగోన్నతి పత్రాలను అందజేశారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీని నాయకుడు బయ్య మొగిలి ఎస్ఓటూ జియం కె రాజమల్లు పిఓ ఎం నరేందర్ పర్సనల్ మేనేజర్ ఆర్ తిరుపతి ఎస్ ఇ (సివిల్) మదీనా బాషా సీనియర్ పర్సనల్ అధికారి ప్రశాంత్ వివిధ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.



# ఎడిటోరియల్

## ఏపీకి మోడీ వరాలు మోసుకొస్తున్నారా ?

ఎట్టకేలకు కొత్త ఏడాది మొదట్లోనే ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన ఖరారు అయింది. ఈ నెల 8న నరేంద్ర మోడీ విశాఖలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఆయన ఏయూ ఇంజనీరింగ్ కళాశాల గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసే భారీ బహిరంగ సభలో ప్రసంగించనున్నారు. దేశానికి మూడవసారి వరసగా ప్రధాని అయిన తరువాత మోడీ తొలిసారిగా విశాఖకు వస్తున్నారు. అందులోనూ ఆయన విశాఖ టూర్ పెట్టుకున్నారు అంటే విశాఖకు సంబంధించిన కీలక అంశాల మీద ఆయన నుంచి క్లారిటీ వస్తుందా అని చర్చిస్తున్నారు. దాదాపుగా పదిహేను వందల రోజుల నుంచి విశాఖ స్టీల్ ప్లాంట్ లో కార్మికులు ఉద్యోగులు నిరసనలు నిర్వహిస్తున్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ని ప్రైవేట్ పరం చేయవద్దు అని వారు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. విశాఖ వస్తున్న మోడీ ఈ విషయం మీద కచ్చితమైన హామీ ఇవ్వాల్సి ఉందని అంటున్నారు. అంతే కాదు విశాఖ అభివృద్ధి గురించి కూడా మోడీ ప్రకటనలు చేయాలని కోరుతున్నారు. గత పదేళ్ళుగా పెండింగులో ఉన్న ఉత్తరాంధ్ర కు సంబంధించిన విభజన హామీల మీద కూడా మోడీ స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని కోరుతున్నారు. అయితే మోడీ విశాఖ షెడ్యూల్ ఈ విధంగా ఉంది. ఆయన ఎనిమిదవ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు విశాఖలో అడుగుపెడతారు. దాదాపుగా నాలుగు గంటల పాటు ఆయన విశాఖలో గడుపుతారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో ఆయన మాట్లాడిన తరువాత ఏయూ వేదికగా జరిగే బహిరంగ సభ నుంచి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. మోడీ ఏపీకి సంబంధించిన అనేక కార్యక్రమలా గురినిచ్ మాట్లాడుతారని అంటున్నారు. అలాగే విశాఖకు సంబంధించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు వర్చువల్ విధానం ద్వారా మోడీ ప్రారంభిస్తారు అని అంటున్నారు. మోడీ పర్యటనలో విశాఖ వేదిక నుంచి ఏపీకి సంబంధించిన కీలక ప్రకటనలు చేస్తారు అని అంటున్నారు. ఏపీ ప్రభుత్వం అమరావతి పోలవరం ఈ రెండూ ప్రాధాన్యతలుగా పెట్టుకుంది. దాంతో వీటి మీద మోడీ మరిన్ని వరాలు ఇస్తూనే అనేక ఇతర అభివృద్ధి కార్యక్రమాల గురించి కూడా స్పష్టత ఇవ్వనున్నారు అని అంటున్నారు.ఏపీలో పలు జాతీయ రహదారులను ఇప్పటికే కేంద్రం మంజూరు చేసింది వీటితో పాటుగా మరిన్ని కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నారు అని అంటున్నారు. చంద్రబాబు ఇటీవల ఢిల్లీకి వెళ్ళి ప్రధాని నరేంద్ర మోడీని కలసి అరగంటకు పైగా చర్చించారు. దాంతో పాటు ఏపీకి దండీగా నిధులను ఆయన కోరారు. వీటి మీద మోడీ విశాఖ సభ నుంచి ఏ ఏ వరాలు ఇస్తారు అన్న ఉత్కంఠ అయితే ఉంది. అన్నింటికీ మించి విశాఖ స్టీల్ ప్లాంట్ గురించి మోడీ ఏమి చెబుతారు అన్నది సర్వత్రా ఆసక్తిగా ఉంది విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ విషయంలో మోడీ మాట్లాడకపోతే మాత్రం ఇక ఉక్కు విషయంలో ప్రైవేట్ తథ్యమని నిర్ణయానికి రావచ్చు అని అంటున్నారు. ఎందుకంటే ఇప్పటికి నాలుగేళ్ళుగా ప్రైవేట్ బాటన ఉక్కు నెమ్మదిగా కదులుతోంది. ప్రధాని ఈ విషయంలో మాట్లాడకపోవడం కూడా మరో అర్థంగా భావించుకోవచ్చు అని అంటున్నారు. చూడాలి మరి మోడీ ఉక్కు కర్మాగారం మీద ఏ రకంగా రెస్పాండ్ అవుతారో.

## కిషోర్ వికాసం రెండవ విడత విలేజ్ లెవెల్ రిసోర్స్ పర్సన్స్ కి ట్రైనింగ్



**వత్సవాయి జనవరి 2 (వార్తప్రభ)**వత్సవాయి లో ఐసిడిఎస్ సిడిపిఓ లక్ష్మీ భార్గవి మరియు ఎసిడి పిఓ నాగమణి ఆధ్వర్యంలో కిషోర్ వికాసం రెండవ విడత విలేజ్ లెవెల్ రిసోర్స్ పర్సన్స్ కి ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా కిషోరీ బాలికలకు నాణ్యమైన విద్య సంపూర్ణ ఆరోగ్యం ఆహారం లింగ వివక్షత నైపుణ్యం ఉపాధి ఆత్మరక్షణ మానవ అక్రమ రవాణా బాల్యవివాహాలు నరికట్టడం లైంగిక వేధింపుల నుండి రక్షణ వ్యక్తిగత రుతుస్రావ పరిశుభ్రత మొదలైన విషయాలలో ముఖ్యంగా ఈ కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించేందుకు విలేజ్ లెవెల్ రిసోర్స్ పర్సన్స్ కి ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. విలేజ్ లెవల్ రిసోర్స్ పర్సన్స్ గ్రామాలలో ఉన్న హై స్కూల్, అప్పర్ ప్రైమరీ స్కూల్లో ఉన్న కిషోర్ బాలికలకు పై విషయాలపై అవగాహన కల్పించి వారికి సహాయపడేలా చూడటం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం.విలేజ్ లెవెల్ రిసోర్స్ పర్సన్స్ గా ప్రతి గ్రామం నుండి వెల్ఫేర్ అసిస్టెంట్, మహిళా పోలీస్, అంగన్వాడీ కార్యకర్త , ఏఎన్ఎం మరియు స్కూల్ టీచర్ మెంబర్స్ గా ఉంటారు. గ్రామాలలో ఉన్న కిషోర్ బాలికలను గ్రూపులుగా ఏర్పాటు చేసి వారికి పై విషయాలపై అవగాహన ఇవ్వాల్సిన బాధ్యత వీరిపై ఉంది.ఈ కార్యక్రమానికి ఎంపీడీవో రాంబాబు,స్కూల్ హెచ్ఎం అశోక్ కుమార్, హెల్త్ సూపర్వైజర్ ఉషారాణి , ప్రియదర్శిని, అడ్వకేట్ బసవరాజు హాజరవడం జరిగింది.

## దివ్యాంగ విద్యార్థులకు దుప్పట్లు, టవల్స్, పండ్లు పంపిణీ

**ఇబ్రహీంపట్నం, జనవరి 2(వార్తా ప్రభ ప్రతినిధి):–** స్థానిక భవిత సెంటర్ విద్యార్థులకు కొటికలపూడి కోరేపు ప్రేమ్ మినిస్ట్రీస్ పాస్టర్ మల్లేటి రామకృష్ణ గురువారం దుప్పట్లు, టవల్స్, పండ్లు పంపిణీ చేశారు. దివ్యాంగ విద్యార్థులకు సాయం చేయడం సంతోషంగా ఉందన్నారు. మరిన్ని సంస్థలు ముందుకు వచ్చి వారికి తమవంతు చేతనైన సాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో రెంటపల్లి ఏసుపాదం, పప్పుల రాజారావు, అర్జా నాని, ఉపాధ్యాయులు చంద్రావతి, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో సాగునీటి సంఘాల వ్యవస్థతో అద్భుత ఫలితాలు

- సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకటగోపాలకృష్ణారావు
- ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి కృతజ్ఞతలు తెలిపిన 'ఆళ్ళ'

**విజయవాడ పశ్చిమ జనవరి 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్రంలో ఎన్.డి.ఏ ప్రభుత్వం సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించి రైతులకు మూడు అంచలలో భాగస్వామ్యం ఇచ్చినందున రాబోయే ఐదు సంవత్సరాలలో అద్భుత ఫలితాలు రానున్నాయని సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు, నాగార్జున సాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ – చైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా నిన్న రాత్రి మంగళగిరిలోని కేంద్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, సాగునీటి సంఘాల సమాఖ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ లు, కొమ్మారెడ్డి రాజేష్, పామర్తి శ్రీనివాసరావులతో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేసి రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన సాగునీటి సంఘాల వ్యవస్థ మీద ఒక నివేదికను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు అందజేశారు. ఇదే విషయమై ఈరోజు ఉదయం విజయవాడ లోని రాష్ట్రసాగునీటి సంఘాల సమాఖ్య కార్యాలయం నుండి ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ ప్రస్తుత ఎన్.డి.ఏ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దశ–దిశా నిర్దేశంతో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రివర్యులు డాక్టర్ నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో గత నెలలో సాగునీటి సంఘాలకు పారదర్శకంగా ఏకగ్రీవంగా ఎన్నికలు జరిపి రాష్ట్రవ్యాప్తంగా భారీ, మధ్య తరహా, చిన్న నీటి పారుదల వ్యవస్థలతో కలిపి 6,149 సాగునీటి వినియోగదారుల సంఘాల అధ్యక్షులకు, 245 డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ లకు, 58 మంది ప్రాజెక్టు కమిటీ చైర్మన్ లకు, 49,000 ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులకు రైతులకు సేవ చేసే అవకాశం ఇవ్వటం గొప్ప విషయం అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం 2019–2024 లో సాగునీటి సంఘాల వ్యవస్థను నిర్వీర్యం చేస్తే 2014–2019 లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం 1997 తర్వాత రెండవసారి సాగునీటి సంఘాల వ్యవస్థను పునరుద్ధరించి రాష్ట్రవ్యాప్తంగా సాగునీటి సంఘాల ప్రతినిధులతో నీరు–చెట్టు ద్వారా



చెరువుల పూడిక తీత, చెక్–డ్యాంల నిర్మాణం, కాలువల పూడిక తీత, పంట కుంటల నిర్మాణం, తదితర నీటి సంరక్షణ పనులు చేయటం వలన రాష్ట్రవ్యాప్తంగా 90 టీఎంసీల భూగర్భ జలాలు అదనంగా నిల్వ చేయటం వలన అప్పటి తెలుగుదేశం ప్రభుత్వానికి కేంద్రం నుంచి 9 ప్రతిభా అవార్డులు వచ్చాయని తెలిపారు. ప్రస్తుత ఎన్.డి.ఏ. ప్రభుత్వంలో ప్రస్తుతం పునరుద్ధరించిన సాగునీటి సంఘాల వ్యవస్థ ద్వారా జలవనరుల రంగంలో అద్భుత ఫలితాలు రావటం ఖాయమని అన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో ప్రతిపాదించిన విధంగా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ లకు జిల్లా పరిషత్, డి.ఆర్.సి. సమావేశాలలో ప్రత్యేక ఆహ్వానితులుగా, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ లకు మండల పరిషత్ సమావేశాలలో ప్రత్యేక ఆహ్వానితులుగా, గ్రామ పంచాయతీ సమావేశాలలో సాగునీటి వినియోగదారుల సంఘాల అధ్యక్షులు ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొనుటకు అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువచ్చినట్లుగా 'ఆళ్ళ' తెలిపారు. ఈ నివేదిక సమర్పించిన వారిలో డిస్ట్రిబ్యూటరీ కమిటి చైర్మన్ లు దేవినేని సత్యనారాయణ, కొసరాజు రాంబాబు తదితరులు ఉన్నారు.

# మీ ప్రాణాలు, మీ కుటుంబ సంక్షేమ బాధ్యత ఇకనుంచి మీ ఇష్టం కాదు

- ట్రాఫిక్ నియంత్రణ, ట్రాఫిక్ జామ్ సమస్యల క్లియరెన్స్ తో పాటుగా....
- మీ ప్రాణాలు, మీ కుటుంబం సంక్షేమ భాధ్యతలు కూడా ఇక మావే....
- అందుకే. ప్రకాశం బ్యారేజ్ పై నో హెల్మెట్ ...నో ఎంట్రీ నిఘా ఏర్పాటు
- వెస్ట్ జోన్ ట్రాఫిక్ పోలీసుల విడవని మంకు పట్టు
- అమ్మ ప్రేమ లాంటి హెల్మెట్ ధరించండి...
- నిండు నూరేళ్ళుజీవించండి
- నగర ట్రాఫిక్ ఏ డి సి పి ప్రసన్న కుమార్ ఉవాచ

**విజయవాడ పశ్చిమ జనవరి 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నా ప్రాణాలు నా ఇష్టం... నా కుటుంబం సంక్షేమ భాధ్యతలు నా ఇష్టం అంటూ మూర?త్వం వితండవాదంతో రోడ్డుపై కి వచ్చే ద్విచక్ర వాహనాల చోదకులకు ట్రాఫిక్ పోలీసులు నేడు అడుగడుగునా వాహనాలు యజమానులకు మింగుడు పడని చేప ముల్లులా అడ్డు తగులుతున్నారు. వేటాడి వేటాడి హెల్మెట్ లేనివారికి పట్టుకొని జరిమానా విధించడమే గాకుండా పాత బకాయిలు, కొత్త చాలానాలు అపరాధ రుసుం ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. ఐతే పక్కదారూలు పట్టే అవకాశాలు కూడా లేకుండా ముప్పతిప్పలు పెట్టి ద్విచక్ర వాహనాల యజమానులు తప్పనిసరి గా హెల్మెట్ వాడేలాగా ట్రాఫిక్ పోలీసులు పట్టువదలని విక్రమార్కునిలాగా నిరంతరం కేసులు రాస్తూనే వున్నారు. ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ కమిషనర్ రాజశేఖర్ బాబు ఆదేశాల మేరకు ట్రాఫిక్ డిసిపి కృష్ణమూర్తి నాయుడు ఉత్తర్వుల ప్రకారం ట్రాఫిక్ ఏ డి సి పి ప్రసన్నకుమార్ పర్యవేక్షణలో సీతమ్మ వారి పాదాలు మరియు ప్రకాశం బ్యారేజ్ వద్ద """"నో హెల్మెట్ నో బ్యారేజ్ """" """"నో హెల్మెట్ నో ఎంట్రెన్స్""""" అను నినాదంతో హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులను ప్రకాశం బ్యారేజ్ వైపుకి పంపకుండా నిలుపుదల చేసి వారికి కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నారు. వాహన దారుని సంబంధిత పత్రాలను పరిశీలించి వారికి చలనాలు విధించి ఆ చాలానాలు కట్టిన తర్వాత వాహనాలను ఇచ్చే విధంగా




గురువారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. స్పెషల్ డ్రైవ్ ను ఎడిసిపి ప్రసన్న కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రసన్నకుమార్ మాట్లాడుతూ """"""మానవ జీవితంలో అమ్మ ప్రేమ ఎంత అవసరమో అదేవిధంగా ద్విచక్ర వాహనదారులు వాహనాల నడుపునప్పుడు హెల్మెట్ ధరించడం కూడా అంతే అవసరమని అని అమ్మ ప్రేమ ఒకరోజు కాకపోయినా ఇంకొక రోజు పొందగలం కానీ హెల్మెట్ ధరించకుండా చేసే ప్రయాణాల వల్ల ప్రమాదం జరిగితే ప్రాణం, జీవితం తిరిగి రాదని""""""" తెలిపారు. వన్ ట్రాఫిక్ ఏసిపి రామచంద్రరావు , వన్ ట్రాఫిక్ సెక్టర్ వన్ సిఐ ఉమామహేశ్వర రావు, ఆర్ఎస్ఐలు శ్రీధర్ ,లక్ష్మణరావు, సిబ్బంది ఈ స్పెషల్ డ్రైవ్ లో పాల్గొన్నారు

# కానిస్టేబుల్ సెలక్షన్ లో అపశృతి

## దేహ దారుఢ్య పరీక్షలో యువకుడు మృతి.



**మచిలిపట్నం జనవరి 2 (వార్తాప్రభ ప్రతినిధి)** ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ లెవెల్ రిక్రూట్మెంట్ బోర్డ్ గత కొన్ని రోజులుగా నిరుద్యోగ యువకులకు ఉద్యోగ నియమక ప్రక్రియలో గతంలో ప్రిలిమినరీ పరీక్ష లో ఉత్తీర్ణత పొందిన వారికి దేహ దారుఢ్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఉమ్మడి కృష్ణాజిల్లాకు చెందిన అభ్యర్థులకు లక్ష్మీ టైల్స్ సెంటర్లోని పోలీస్ కార్యాలయాన్ని పోలీస్ పెరల్స్ గ్రౌండ్స్ నందు ప్రతిరోజు 600 మందికి ఫిజికల్ ఈవెంట్స్ మూడు రోజులు నిర్వహిస్తున్నారు. గురువారం అవివాహితుడు దారావత్ చంద్రశేఖర్ (25) అనే అభ్యర్థి ఈ దేహదారుఢ్య పరీక్షలలో 1600 మీటర్ల పరుగు పందాలలో నాలుగో రౌండు పరిగెత్తుతూ ఉండగా ఎగ శ్వాసతో తీవ్ర అస్వస్థకు గురయ్యాడు. అక్కడే ఉన్న వైద్యులు ప్రథమ చికిత్స నిర్వహించారు. అనంతరం పోలీసులు హుటా హుటీన చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు అభ్యర్థికి చికిత్స చేస్తుండగా పరిస్థితి విషమంగా మారి గుండెపోటు రావటంతో మృతి చెందాడు.మృతి చెందిన అభ్యర్థి కృష్ణాజిల్లా ఏ కొండూరు గ్రామానికి చెందిన వ్యక్తి. మృతుడు తండ్రి దరావత్ దేవ వ్యవసాయం కూలీ పనులు చేసుకుంటూ కుమారుడిని డిగ్రీ చదివించాడు.ఉద్యోగం సాధించి కుటుంబ సభ్యులను పోషిస్తాడని ఆశతో ఎదురుచూసిన తల్లిదండ్రులు కుమారుడి మరణ వార్త విని కన్నీటి పర్యంతం అయ్యారు. ఏ కొండూరు గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. ఆసుపత్రి సిబ్బంది మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రి మార్చ్యూరి లో ఉంచారు.రేపు పోస్ట్ మార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించనున్నారు.

# అన్యాక్రాంతమైన అసైన్డ్ భూములను ఇప్పించండి

## – ఇబ్రహీంపట్నం తహసీల్దార్ కు కేతనకొండ రైతుల వినతి

**ఇబ్రహీంపట్నం, జనవరి 02(వార్తా ప్రభ ప్రతినిధి):–** మండల పరిధిలోని జమీ నవే పోతవరం (రెవెన్యూ) గ్రామంలో అన్యాక్రాంతమైన ఎస్సీ రైతుల అసైన్డ్ భూములను సర్వే చేసి తిరిగి ఇప్పించాలని కేతనకొండ రైతులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఇబ్రహీంపట్నం తహసీల్దార్ వై.వెంకటేశ్వర్లుకు గురువారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పూర్వీకులు సాగు చేసిన అసైన్డ్ భూములు అన్యాక్రాంతమవడంతో తమకు అన్యాయం జరిగిందన్నారు. దీనిపై గ్రామ రెవెన్యూ సదస్సులో ఆర్డీవో చైతన్యకు కూడా ఫిర్యాదు చేశామని, ఆయన పరిశీలించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారన్నారు. తహసీల్దార్ కు ఆదేశాలు కూడా జారీ చేశారని చెప్పారు. బాధితులతో తహసీల్దార్ మాట్లాడుతూ ఎస్సీ రైతులు సాగు చేసిన అసైన్డ్ భూములకు సంబంధించిన ఆధారాలు, ధ్రువపత్రాలను కార్యాలయంలో సమర్పిస్తే పరిశీలించి న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామస్థులు ఉప్పులూరి ఏసురత్నం, మోగులూరు ఏసుపాదం, పులి బాబు, మంద పుల్లయ్య, మోగులూరు



పాపారావు, గురజాల మోషే, దాసు, రాము, భారతి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర వినూత్న ఆలోచన... ప్రభుత్వ ఆసుపత్రికి మహర్దశ



**కనిగిరి జనవరి 2 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రిని కార్పొరేట్ ఆసుపత్రి స్థాయిలో తీర్చిదిద్దేందుకు శాసన సభ్యునిగా గెలుపొందిన నాటినుండి అహర్నిశలు కృషి చేస్తున్నారు. అందులో భాగంగా బుధవారం నూతన సంవత్సర వేడుకల్లో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. టిడిపి శ్రేణులు, ప్రజలు, అధికారులు పూలదండలు, బొకేలు, శాలువలు కు బదులు కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రికి విరాళాల రూపంలో సహాయం చేయాలని, విరాళాల బాక్సును ఏర్పాటు చేశారు. విరాళాల రూపంలో 3,28,773 రూపాయలు సమకూర్చినట్లు ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర తెలిపారు. కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి విరాళాలు అందించిన వారికి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## జగ్గయ్యపేటలో శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) కి ఉరుసు మహోత్సవ ఆహ్వానం



**జగ్గయ్యపేట జనవరి 2 (వార్తప్రభ)**నియోజవర్గ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) కి కొండపల్లి హజరత్ సయ్యద్ షాబుఖారి బాబా దర్గా 428 వ ఉరుసు మహోత్సవాలకు హాజరవ్వాలని ఆయనకు ఆహ్వానం అందజేశారు. కమిటీ సభ్యులు. పట్టణంలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం హజరత్ సయ్యద్ షాబుఖారి బాబా దర్గా 428 వ ఉరుసు మహోత్సవాలు జనవరి 9,10,11 తేదీలలో జరగనున్నాయి. ఈ ఉరుసు మహోత్సవాలకు అతిథిగా రావాల్సిందిగా కమిటీ సభ్యులు ఆహ్వానం అందించారు.ఈ కార్యక్రమంలో ఉరుసు కమిటీ సభ్యులు ఎస్ఎం ఫైజాన్, మహమ్మద్ అప్సర్, షేక్ మహబూబ్ సుభాని, షేక్ సమీవుల్లా, షేక్ అమనుల్లా, భాష, షమ్స్ తబరేజ్, షేక్ ఇబ్రహీం, షేక్ జిలాని, కత్తి రాజు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల పెండింగ్ చలానాల వసూలు - యస్ఐ జి రాజు




**జగ్గయ్యపేట జనవరి 2 (వార్తప్రభ)**యన్.టి.ఆర్ జిల్లా వ్యాప్తంగా సిపి యస్.వి రాజశేఖర్ బాబు,ఏసిపి తిలక్ ఆదేశాలు సిఐ వెంకటేశ్వరరావు మేరకు జగ్గయ్యపేట పట్టణ యస్ఐ జి రాజు,ట్రాఫిక్ యస్ఐ శ్రీనివాస్ లు వాహనాల పెండింగ్ చలానాల వసూలు ప్రత్యేక డ్రైవ్ ని నిర్వహించడం జరుగుతుంది.ఇప్పటి నెలల తరబడి చలానాలు పెండింగ్ లో ఉన్న అట్టి వాహనాలను సీజ్ చేయబడుతుందని యస్ఐ జి రాజు ప్రకటన ద్వారా తెలియజేసారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా కోట్లలో వాహనాల చలానాలు పెండింగ్ లో ఉన్నాయని గత కొన్ని రోజులుగా జిల్లా అధికారుల ఆదేశాల మేరకు పట్టణంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి చలానా నగదులను కట్టించడం జరుగుతుందని ఆయన అన్నారు.వాహదారులు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా వాహనాల రూల్స్ ను పాటించాలని లేనియెడల జరిమానాలు తప్పవని ఆయన అన్నారు.చింతలేని వాహనల ప్రయాణం అంటే ప్రభుత్వ నిబంధనలను పాటించి సేఫ్టీ గా ఇంటికి చేరి కుటుంబంతో సంతోషంగా ఉండటమేనని ఆయన అన్నారు.



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి నీ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అఖిల భారత యాదవ మహాసభ ఏపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్ –వార్తా ప్రభ, అమరావతి

# పుస్తక పఠనంతో కొత్త ఆలోచనలు -జిల్లా కలెక్టర్

**మచిలిపట్నం జనవరి 2 (వార్తాప్రభ ప్రతినిధి)**పుస్తక పఠనం ప్రతి ఒక్కరినీ కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్తుందని, ఆ అనుభూతుని ఆస్వాదించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సూచించారు. గురువారం మధ్యాహ్నం ఆయన కలెక్టరేట్లోని ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక మందిరంలో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి రెండు బీరువాలతో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని ప్రారంభించారు. పండుగలు, ముఖ్యమైన సందర్భాలలో తనను కలవడానికి వచ్చినప్పుడు పుష్పగుచ్ఛాలు, మొక్కలు, స్వీట్స్, శాలువలకు బదులుగా ఉపయోగపడే మంచి పుస్తకాలను కానుకగా అందించాలని, తద్వారా వాటిని అవసరమైన వారు చదువుకునేందుకు వీలుగా భద్రపరచడం జరుగుతుందన్నారు.అదేవిధంగా విద్యార్థులకు ఉపయోగపడే రాత పుస్తకాలు, పెన్నులు, ప్యాడ్లు, ప్లేట్లు, స్కేళ్ళు తదితర విద్య సంబంధ ఉపకారణలను అందించాలని వాటిని సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో చదివే విద్యార్థులకు అందించటం జరుగుతుందన్నారు.



తాను ఇప్పటికీ సమయం దొరికినప్పుడల్లా పుస్తకాలను ఎంతో ఆసక్తిగా చదువుతానని, చదువుకునే రోజుల్లో సైతం పుస్తక పఠనానికి ఎక్కువ సమయం కేటాయించేవాడినని నాటి సంగతులను కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులతో పంచుకున్నారు. ఇప్పటివరకు వివిధ రకాలైన 286 పుస్తకాలు అధికారుల నుంచి రాగ, వాటన్నిటిని ప్రత్యేకమైన బీరువాల్లో భద్రపరిచారు. అందుబాటులో ఉన్న పుస్తకాలను చదువుకోదలిచినవారు అక్కడే చదువుకుని మరల అక్కడ ఉన్న సిబ్బందికి అందించాల్సి ఉంటుందని ఆయన సూచించారు. జిల్లా కలెక్టర్ చేసిన ఈ ప్రయత్నాన్ని పలువురు అధికారులు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె చంద్రశేఖర రావు, కె ఆర్ ఆర్ సి డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, ఉద్యాన శాఖ అధికారిణి జె జ్యోతి, మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ పిడి విజయలక్ష్మి, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిమ్రా ఫార్మసీ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు



**ఇబ్రహీంపట్నం జనవరి 02(వార్తా ప్రభ ప్రతినిధి):**–స్థానిక నిమ్రా ఫార్మసీ కళాశాలలో గురువారం నాడు చివరి సంవత్సరం చదువుతున్న ఫార్మసీ విద్యార్థులకు ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. ప్రముఖ సంస్థ బల్క్ డ్రగ్ దివీస్ లేబరేటరీ ఆధ్వర్యంలో ఈ ప్రాంగణం ఎంపికలు నిర్వహించారు. ఈ ప్రాంగణ ఎంపికలకు వివిధ కళాశాలల నుంచి సుమారు 132 విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. వివిధ దశలలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపికైన విద్యార్థులను చివరగా సంస్థలో వ్యక్తిగత ఇంటర్వ్యూ నిర్వహించి నియామక పత్రం అందజేస్తారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జనార్దన్ మాట్లాడుతూ ఫార్మసీ రంగంలో విద్యార్థిని విద్యార్థులకు ఎన్నో అవకాశాలు ఎదురుచూస్తున్నాయని, దివిస్ లేబరేటరీస్ లాంటి పేరుగాంచిన సంస్థ తమ కళాశాలలో ఎంపికలు నిర్వహించడం శుభపరిణామం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో దివిస్ లాబరేటరీ హెచ్ఆర్ మేనేజర్ రామకృష్ణ ఎంపికలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ సయ్యద్ గులాం గౌస్,కళాశాల పేస్మెంట్ ఆఫీసర్ కోలా విజ రాజరాజేశ్వరి, కళాశాల సిబ్బంది దొంతు సుస్మిత, అధ్యాపక బృందం ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

## ఆచార్య బృందావనం పార్థసారధికి గౌరవ డాక్టరేట్



**విజయవాడ : జనవరి 2 (వార్తాప్రభ ప్రతినిధి)**సనాతన ధర్మ పరిరక్షణ, సంప్రదాయ, సాంస్కృతిక పునరుజ్జీవనానికి చేస్తున్న కృషికి గుర్తింపుగా మారిషస్ దేశంలోని హరి హర దేవస్థానం ప్రధాన అర్చకులు ఆచార్య బృందావనం పార్థసారధి కి హర్యానాలోని నీలం విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ ని అందించింది. విశ్వవిద్యాలయంలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో ఆచార్య బృందావనం పార్థసారధికి ఈ గౌరవ డాక్టరేట్ ను విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని, విదేశంలో ఉండి కూడా మన సనాతన ధర్మాన్ని ఆచరిస్తూ పదిమందికి ఆదర్శంగా నిలుస్తున్నందుకు ఆయనను అభినందించారు.

## మోటార్ వెహికల్ ఫైనాన్షియర్స్ సమస్యలు పరిష్కారానికి మంత్రికి వినతి



**విజయవాడ, జనవరి 2 (వార్తాప్రభ ప్రతినిధి )**వాహన్–పరివాహన్ సాఫ్ట్‌వేర్–రిక్కి సంబంధించిన సమస్యలకు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర రవాణా యువజన క్రీడాశాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డికి గోదావరి డిస్ట్రిక్ట్ ఫైనాన్షియర్స్ అసోసియేషన్ సభ్యులు క్యాంపు కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. అనంతరం మంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు

## చక్కని బొమ్మ మాటలు

అందమైన పక్షులు
స్వేచ్ఛగలవి పక్షులు
నింగిలో హాయిగా
విహరించే పక్షులు
వనంలోని పూవులు
ఇష్టమైన పూవులు
కనువిందు చేసే
సొగసులీను పూవులు
ఇంటిలోని పిల్లలు
ముద్దులొలుకు పిల్లలు
అవనిలో అందరిని
అలరించే పిల్లలు
పుడమిలోని తరువులు
ఫలాలిచ్చు తరువులు
మానవాళి మనుగడకు
ఉపకరించు తరువులు
వసుధలోన వనితలు



సదనంలో జ్యోతులు
కుటుంబాన్ని దిద్దే
బాధ్యత గల వనితలు
బుద్ధి చెప్పు గురువులు
గద్దించే గురువులు
సమాజాన పూజ్యులు
జ్ఞానమిచ్చు గురువులు

**గద్వాలసోమన్న,**
ఎమ్మిగనూరు,9966414580

## కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు- జిల్లా కలెక్టర్

**మచిలిపట్నం జనవరి 2 (వార్తాప్రభ ప్రతినిధి)**సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లాలో కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ హెచ్చరించారు. గురువారం మధ్యాహ్నం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో పోలీసు, పశుసంవర్ధక, రెవెన్యూ, మున్సిపల్ తదితర శాఖాధికారులతో కోడి పందేల నిర్వహణ నిషేధంపై తీసుకోవాల్సిన చర్యలపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడా కూడా కోడి పందేలు నిర్వహించకుండా సంబంధిత అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకోసం అధికారులతో కూడిన డివిజన్, మండల, గ్రామ స్థాయి టీములను ఏర్పాటు చేసి కోడి పందేలు నిర్వహించకుండా నిలువరించేందుకు పకడ్బందీ ప్రణాళికను రూపొందించాలని అన్నారు. కోడి పందేలు జరుగుతున్నాయన్న సమాచారం అందిన వెంటనే అక్కడకు వెళ్లి తగు చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో కోడి పందేలు నిర్వహించినట్లు తెలిసిన ప్రాంతాలలో 144 సెక్షన్ విధించాలని చెబుతూ ఆదేశాలు అతిక్రమించిన వారిపై సెక్షన్ 10 ఏపి గేమింగ్ యాక్ట్ 1974, అదేవిధంగా సెక్షన్ 34 జంతుహింస నివారణ చట్టం ప్రకారం క్రిమినల్ చర్యలు తీసుకోవాలని, బెట్టింగులు, పేకాట శిబిరాలపై దాడులు చేసి కేసులు నమోదు చేయాలని చెప్పారు. గత సంవత్సరంలో కోడి పందేలు నిర్వహించిన వారిని, కత్తులు కట్టే వారిని గుర్తించి బైండోవర్ కేసులు నమోదు చేయాలన్నారు. కోడి పందేల నిర్వహణ నిషేధంపై గ్రామాలలో టాం టాం వేయించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో మచిలీపట్నం, గుడివాడ, ఉయ్యూరు రెవెన్యూ డివిజన్ల అధికారులు కే స్వాతి, జి బాలసుబ్రమణ్యం, బిఎస్ హేలా షారోన్, పశుసంవర్ధక శాఖ



అధికారి చిన్న నరసింహులు, జడ్పీ సీఈవో కన్నమనాయుడు, మచిలీపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ బాపిరాజు, మార్కెటింగ్ ఎడి నిత్యానంద, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రజకుల అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తా

**సి. సావిత్రి, ఛైర్ పర్సన్, ఆంధ్రప్రదేశ్ రజక సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్**



**విజయవాడ, జనవరి 2 (వార్తాప్రభ ప్రతినిధి)**రజకులను అభివృద్ధి బాటలో పయనించేలా వారికి అండగా ఉంటానని ఆంధ్రప్రదేశ్ రజక సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్ పర్సన్ సి. సావిత్రి తెలిపారు. గొల్లపూడి బీసీ భవన్ లో గురువారం ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ రజక సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్స్ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ఛైర్ పర్సన్ సి. సావిత్రి మాట్లాడుతూ రజకులకు ఈ రోజు సుధినమని దానికి కారణం ఎంపికైన 15 మంది డైరెక్టర్ల చేత ఛైర్ పర్సన్ గా నేను ప్రమాణ స్వీకారం చేయించడమేనన్నారు. ఇప్పటి వరకు ఏ ఒక్క కార్పొరేషన్ చైర్మన్ కూడా ఇలా ఎంపికైన డైరెక్టర్ల చేత ప్రమాణ స్వీకారం చేయించలేదన్నారు. మా అందిరిపై ఎంతో గురుతరమైన బాధ్యత ఉందన్నారు. ప్రభుత్వం అందించే అన్ని సంక్షేమ, అభివృద్ధి ఫలాలు రజకులకు అందించి వారికి సమాజంలో ఒక గుర్తింపును తీసుకొస్తానన్నారు. అంతేకాకుండా రజకుల సంక్షేమానికి, ఉపాధికి సంబంధించి ఉన్న జీవోలను ప్రభుత్వం అమలు చేసి వారిని వృత్తి పరంగా మరింత ప్రోత్సహించాలన్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని సంక్షేమ హాస్టల్స్ లో బట్టలు ఉతికే పనిని రజకులకు అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, దీని కోసం ఉన్న జీవోలను పట్టిష్టంగా అమలు చేయాలన్నారు. ప్రభుత్వం అందించే అన్ని అభివృద్ధి ఫలాలు రజకులకు చేరితే ఆ జాతి అభివృద్ధి బాట లో పయనిస్తుందన్నారు. రజకుల స్థలాల్లో లాండ్రీ షాపులు పెట్టుకునేందుకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నామన్నారు. రజకుల కులస్తులకు కూటమి సర్కార్ ఎంతో ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రజక కుల వృత్తులకు చెందిన పనిముట్లు వారికి అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. చిట్ట చివరి రజక బిడ్డ వరకు ప్రభుత్వ సహాయం అందేలా చూస్తానన్నారు. శాసనమండలి సభ్యులు దువ్వారపు రామారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్రంలో అధివృద్ధికి బాటలు పడుతున్నాయన్నారు. బీసీ లతో



మమేకమైన వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని, అనేక సంక్షేమ పథకాల ద్వారా బీసీ లను ఉన్నత స్థాయికి ముఖ్యమంత్రి చేర్చారన్నారు. 2014–19 మధ్య రజకులకు రజక భవనాలతోపాటు అనేక సంక్షేమ ఫలాలను ముఖ్యమంత్రి అందించారన్నారు. బీసీలకు రూ. 39,000 కోట్లు బడ్జెట్ లో కేటాయించారన్నారు. 2019 లో వచ్చిన ప్రభుత్వం బీసీ ల అభివృద్ధిని తుంగలో తొక్కిందన్నారు. శాసనసభ్యులు గల్లా మాధవి మాట్లాడుతూ రజక వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్లుగా ప్రమాణస్వీకారం చేసిన వారికి నా శుభాకాంక్షలన్నారు. కార్పొరేషన్ లకు నిధులు కేటాయించకుండా గత ప్రభుత్వం కార్పొరేషన్లను నిర్వీర్యం చేసిందన్నారు. నా వంతుగా రజకుల హక్కుల ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. రజకుల అభివృద్ధి కి ప్రతి ఒక్క డైరెక్టర్ ఖచ్చితంగా పనిచేయాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన పదవికి వన్నె తీసుకురావాలన్నారు. తొలుత జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఛైర్ పర్సన్ డైరెక్టర్ల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. రాష్ట్రంలో అన్ని జిల్లాల నుండి రజక సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే



ఏ సమాజంలోనైనా సరే కొత్త బాటలు వేయగలిగిన వారే నాయకులు,స్ఫూర్తి ప్రదాతలు అవుతారు.ఒక అట్టడుగు కులంలో జన్మించి స్వయంకృషితో సమాజానికి సేవ చేసిన సంఘసేవకురాలు,తొలి బాలికల పాఠశాలను స్థాపించి స్త్రీ విద్యకు శ్రీకారం చుట్టడంతో పాటు స్త్రీ జనోద్ధారణకు పాటుపడుతూ నిమ్న వర్గాలకు విద్యను,ఆంగ్ల భాషను అందుబాటులోకి తేవడానికి కృషి చేసిన మహిళా సాధ్వీమణి,భారత దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే.ఈమె మహిళా సాధికారతకు నిలువెత్తు ప్రతిరూపం, ఆధునిక భారతదేశ చరిత్రలో ధృవతారగా నిలిచింది. 1831 జనవరి 3వ తేదీన పశ్చిమ మహారాష్ట్రలోని సతారా జిల్లా నయ గావ్ లో సావిత్రీ బాయి జన్మించారు.తొమ్మిది సంవత్సరాల వయసులోనే జ్యోతి రావ్ పూలే తో వివాహమయింది.నాటి కాలంలో తక్కువ కులాలలో పుట్టిన వారికి చదువులు నిషేదం. ఆడవాళ్ళకి అక్షర కవాటాలు తెరవకూడదనే నియమాలున్న ఆ రోజుల్లో నిరక్షరాస్యురాలిగా ఉన్న సావిత్రీబాయికి భర్త అయిన జ్యోతి రావ్ పూలే మొదటి గురువు అయి విద్యా నేర్పి విద్యావంతురాలిని చేసి,ఉపాధ్యాయ శిక్షణ చేయించారు.అనతి కాలంలోనే సావిత్రీ బాయి పూలే సామాజికోపాధ్యాయురాలయ్యారు.ఇలా శతాబ్దాల క్రిందటే భారత సమాజంలోని పితృస్వామ్య భావజాలాన్ని ధిక్కరించి స్త్రీలు తమ జ్ఞాన నేత్రాలను తెరవాలనీ,మూఢ నమ్మకాలను,అనాచారాలను ధైర్యంగా ఎదిరించాలని హితబోధ చేసేవారు. ఈ క్రమంలోఎన్నో ఇబ్బందులను, అవమానాలను ఎదుర్కొంటూ తాను చదువుకోవడంతో పాటుగా అట్టడుగు కులాల వారికి చదువు చెప్పడం ఆనాటి సమాజంలో ఒక సాహసోపేతమైన చర్య.ఆనాటి మతం చాంధసులు ఈమెపై బురద, పేడ నీళ్ళు,కుళ్ళిన కోడిగుడ్లు విసిరి హింసిస్తూ దుర్భాషలాడేవారు. అయినా ఈమె పట్టువీడలేదు.ఎన్ని అవరోధాలు ఏర్పడినా వాటిని ఓర్పుతో సహించి నేర్పుతో అధిగమించారు.ప్రతీ భార్య భర్తకు బానిసలా కాకుండా ఒక వ్యక్తిలా,ఓ శక్తిలా ఎదగాలని ఆకాంక్షించారు.1848లో తొమ్మిది మంది బాలికలతో బాలికా పాఠశాలను ప్రారంభించి మొదటి ఉపాధ్యాయురాలిగా బోధించారు.తరువాత అనేక బాలికా పాఠశాలలు నెలకొల్పారు.ఈ విధంగా సావిత్రి బాయి పూలే భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా స్థానం పొందారు.1873లో సత్యశోధక్ సమాజం మహిళా విభాగం పేరిట కులాంతర వివాహాలు అనేకం జరిపించారు. బ్రాహ్మణ వర్గానికి చెందిన కాశీ బాయి అనే వితంతువు గర్భం దాల్చడంతో ఆత్మహత్యకు పాల్పడుతున్న సమయంలో ఈమె చూసి,ఆమెను రక్షించి,ఓదార్చి నెలలు నిండిన తరువాత పురుడు పోసి,ఆమెకు పుట్టిన యశ్వంత్ రావును సావిత్రీ బాయి పూలే దంపతులు దత్తత తీసుకుని పెంచి పెద్ద చేశారు.ఈమె మహిళా అభ్యుదయ వాదిగా గుర్తింపుని పొందారు. స్త్రీ విద్యకోసం చేస్తున్న కృషిని గుర్తించి నాటి బ్రిటీష్ ప్రభుత్వం సావిత్రిబాయి పూలేను ఘనంగా సత్కరించింది. 1890 నవంబరు 28న భర్త జ్యోతి రావ్ పూలే చనిపోగా ఆయన చితికి తానే స్వయంగా నిప్పు అంటించి కొత్త సంప్రదాయానికి శ్రీకారం చుట్టారు.ప్లేగు వ్యాధి ప్రబలిన రోజుల్లో ప్రాణాన్ని సైతం లెక్క చేయకుండా తన కుమారుడైన యశ్వంత్ రావుతో కలిసి ప్లేగు వ్యాధి సోకినవారికి సేవలందించి ఎంతోమంది ప్రాణాలను కాపాడారు.అయితే అదే ప్లేగు వ్యాధి సావిత్రిబాయి పూలే కి సోకింది. ఆ వ్యాధి తీవ్రమవడంతో సావిత్రిబాయి పూలే1897 మార్చి10న తుది శ్వాసను విడిచారు.నేటి సమాజంలో కూడా సావిత్రిబాయి పూలే ప్రాముఖ్యత చాలా గొప్పది.1998వ సంవత్సరంలో సావిత్రి బాయి పూలే స్మారకంగా భారత ప్రభుత్వం ఈమె చిత్రంతో కూడిన రెండు రూపాయల విలువగల తపాలా బిళ్ళను ముద్రించింది.ఈమె జన్మ దినాన్ని పురస్కరించుకొని జనవరి 3వ తేదీని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటూ ఉత్తమ సేవలందించిన మహిళా ఉపాధ్యాయినులను సత్కరించడం జరుగుతుంది.నేటి తరం సావిత్రిబాయి పూలే బోధనలు ఆచరణలోనికి తేవడమే ఆమెకు మనమిచ్చే నిజమైన నివాళి.మనకి ఒకే ఒక శత్రువు ఉన్నాడు.ఆశత్రువు పేరే అజ్ఞానం.విద్యావంతులమౌతేనే ఆ శత్రువుని తుదముట్టించ గలం.

**-సావిత్రిభాయి పూలే**
**-కొల్లాబత్తుల సూర్య కుమార్.**

# యువ కెరటాలు 2.0- కొల్లు పునీత్ చంద్ర

## ఐదు సంవత్సరాల తర్వాత తిరిగి ప్రారంభం కానున్న యువ కెరటాలు

**మచిలిపట్నం జనవరి 2 (వార్తాప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం గురువారం రేపటి నుంచి యువ కెరటాలు మచిలీపట్నం హిందూ కళాశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర తనయుడు కొల్లు పునీత్ అన్నారు. మంత్రి కొల్లు రవీంద్ర ప్రతిష్టాత్మకంగా జనవరి మూడు, నాలుగు తేదీల్లో నిర్వహించే యువ కెరటాలు కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తవుతున్నాయని, స్థానిక హిందూ కళాశాల ప్రాంగణంలో యువ కెరటాల కార్యక్రమం రెండు రోజులపాటు జరుగుతాయి అని మెప్మా అధికారి సాయిబాబా తెలిపారు. మంత్రి కొల్లు రవీంద్ర ఆశయం నుండి ఉద్భవించిన యువ కెరటాలు గత పది సంవత్సరాలుగా నిర్వహించడం జరుగుతోందన్నారు. గురువారం హిందూ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ స్వామి వివేకానంద స్ఫూర్తితో 2014 నుండి మంత్రి కొల్లు రవీంద్ర ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. యువతలో నిద్రాణమై ఉన్న కళలను వెలికి తీసే ఉద్దేశంతో, వారిలోని ప్రతిభాపాట వారిని వెలుగులోకి తెచ్చే ఉద్దేశంతో ఈ యువ కెరటాలు కార్యక్రమం కొల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారని తెలిపారు. సచ్ఛీలత, సత్ప్రవర్తన, క్రమశిక్షణ, కార్య దక్షత, యువతలో దాగివున్న ప్రతిభ,వారిలో స్ఫూర్తిని నింపే ఉద్దేశంతో నిర్వహిస్తున్న యువ కెరటాలు కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోందన్నారు. యువత చెడు మార్గాన్ని విస్మరించి, సక్రమమార్గంలో పయనించే లాగా మేధావులతో ఉపన్యాసాలు ఇప్పించడం, ఎలక్యూషన్, డ్రాయింగ్,



పెయింటింగ్,పాటలు,, వ్యాసరచన, తదితర పోటీలు, నిర్వహిస్తున్నామన్నారు. పోటీల్లో గెలుపొందిన యువతకు బహుమతులు అందించడం జరుగుతుందన్నారు. మంత్రి కొల్లు రవీంద్ర ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి ఎదిగిన పదిమంది మేధావుల ఉపన్యాసాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వారి ఉపన్యాసాల ద్వారా విద్యార్థులలో ఉత్తేజాన్ని స్ఫూర్తిని నింపాలని మంత్రి ఉద్దేశ్యమని అన్నారు. యువత చెడు అలవాట్లకు బానిస కారాదని, సన్మార్గంలో నడిచి తల్లిదండ్రులకు పేరు తేవాలని తెలిపారు. సెల్ఫోన్ సంస్కృతికి దూరంగా ఉండాలని అన్నారు. నిరంతర పుస్తక పఠనం విద్యార్థుల్లో విజ్ఞానాన్ని అందిస్తుందని తెలిపారు. విద్యార్థినీ విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను వెలికి తీసి వారిని నిష్ణాతులుగా తీర్చిదిద్దడానికి ఈ యువ కెరటాలు కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందన్నారు. యువ కెరటాలు కార్యక్రమానికి విచ్చేసిన వారికి షడ్రసోపేతమైన విందుని అందించడం జరుగుతుందన్నారు. రవాణా శాఖ పోలీస్ శాఖ, విద్యుత్ శాఖ, నగరపాలక సంస్థ సిబ్బంది, విద్యాశాఖ వారి సంయుక్త సహకారంతో యువ కెరటాలు కార్యక్రమానికి విచ్చేసేవారికి, పాల్గొనే వారికి ఏ విధమైన అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. గజల్ శ్రీనివాస్ కార్యక్రమం యువతను విశేషంగా ఆకర్షిస్తుందని భరోసా ఇచ్చారు. నాల్గవ తేదీ రాష్ట్ర మానవ వనరులు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, లంకే శేషగిరిరావు,లంకి శెట్టి నీరజ, కరెడ్ల సుశీల, హిందూ మహిళా పద్మావతి కళాశాల ప్రిన్సిపాల్ భారతి సింగరాజు, ఇలియాస్ పాషా, దింటకుర్తి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు..

# బాల క్రీడాకారిణి జెస్సీరాజ్‌కు పురందేశ్వరి అభినందన, సన్మానం



విజయవాడ,జనవరి 2 (వార్తాప్రభ ప్రతినిధి)న్యూజిలాండ్‌లో భారత్ తరపున రోలర్‌స్కేటింగ్ ఆటలో బంగారు పతకం సాధించిన బాల క్రీడాకారిణి మాత్రపు జెస్సీరాజ్‌ను భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి అభినందించి, సన్మానించారు. జెస్సీరాజ్ తన తల్లిదండ్రులు మాత్రపు సరేష్, రాధలతో కలసి భాజపా రాష్ట్ర కార్యాలయానికి విచ్చేసి అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరిని గురువారం ఉదయం కలిశారు. ఈ సందర్భంగా పురందేశ్వరి జెస్సీరాజ్‌ను అభినందించి రాబోయే అసియా క్రీడల్లోను పతకం సాధించి భారత్‌కు కీర్తి తేవాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించారు. జెస్సీరాజ్ అనంతరం భాజపా రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్‌జీని కూడా కలసి ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు. బాల క్రీడాకారిణి మాత్రపు జెస్సీరాజ్ (14), 9వ తరగతి, తండ్రి సురేష్, మంగళగిరి, గుంటూరు జిల్లాల నివాసి. 2024లో న్యూజిలాండ్‌లో భారత్ తరపున రోలర్‌స్కేటింగ్ ఆటలో బంగారు పతకం సాధించింది. జెస్సీరాజ్ గతంలో స్కేటింగ్ పోటీల్లో జాతీయ స్థాయిలో 2020, 2022, 23ల్లో బంగారు పతకాలు కూడా గెలుపొందింది. గౌరవనీయ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకుంది. గౌరవనీయ ప్రధాని నరేంద్రమోడీచే బాల పురస్కార అవార్డు పొంది ఆయన ఆశీస్సులు అందుకుంది.

# ప్రతినెలా యాజమాన్య కమిటీ సమావేశాలు తప్పనిసరి



ఇబ్రహీంపట్నం, జనవరి 02(వార్తా ప్రభ ప్రతినిధి):- విద్యా హక్కు చట్టం - 2009 ప్రకారం ప్రతి ప్రభుత్వ పాఠశాలలో నెలకు ఒకసారి పాఠశాల యాజమాన్య కమిటీ సమావేశాలు తప్పనిసరిగా నిర్వహించాలని రిసోర్స్ పర్సన్ శ్రీనివాసరావు సూచించారు. ఇబ్రహీంపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల పరిధిలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసీ చైర్మన్లు, సభ్యులకు గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమావేశాల్లో ఈ విద్యా సంవత్సరంలో పిల్లల విద్యా ప్రగతి, పాఠశాలలో నిర్వహించే అన్ని కార్యక్రమాలు, విడుదలైన నిధులు గురించి యాజమాన్య కమిటీ కన్వీనర్ అయిన ప్రధానోపాధ్యాయులు కమిటీ సభ్యులకు వివరించాలన్నారు. అలాగే ఆయా అంశాలపై చర్చించి తగు నిర్ణయాలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో - 1 సిహెచ్.పుష్పలత, ఎంఈవో - 2 పి.శ్యామ్ బాబు, మండల పరిధిలోని పాఠశాలల హెచ్ఎంలు, ఎస్ఎంసీ చైర్మన్లు పాల్గొన్నారు.

# సంతానం లేదా.. కష్టాలా స్కంద షష్ఠి రోజున ఈ పద్ధతితో కార్తికేయుడిని పూజించండి..

## ప్రతి కోరిక నెరవేరుతుంది



హిందూ మతంలో స్కంద షష్ఠి పండుగకు చాలా ప్రాముఖ్యత ఉంది. ఈ రోజున కార్తికేయుడిని పూజించడం ద్వారా ప్రజల కోరికలన్నీ నెరవేరుతాయి. జీవితంలో ఏర్పడే సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. అంతేకాదు ఇంట్లో సుఖసంతోషాలు, శ్రేయస్సు నెలకొంటాయి. ఈ రోజున కార్తికేయుడిని పూజించడం వల్ల అన్ని రకాల కష్టాలు తొలగిపోతాయి. స్కంద షష్ఠి రోజున కార్తికేయుడిని ఎలా పూజించాలో తెలుసుకుందాం. పంచాంగం ప్రకారం మార్గశిర మాసంలోని శుక్ల పక్ష షష్ఠి తిథి జనవరి 04న రాత్రి 10 గంటలకు ప్రారంభమై మర్నాడు అంటే జనవరి 05 రాత్రి 08:15 గంటలకు ముగుస్తుంది. అటువంటి పరిస్థితిలో ఉదయ తిథి ప్రకారం స్కంద షష్ఠి జనవరి 05వ తేదీ 2025 న జరుపుకుంటారు. భక్తులు కార్తికేయుడిని పూజించే స్కంద షష్ఠి కొత్త సంవత్సరంలో ఇదే మొదటి స్కంద షష్ఠి. కార్తికేయుడిని ఎలా పూజించాలంటే: తెల్లవారు జామున నిద్ర లేచి స్నానం చేసి శుభ్రమైన దుస్తులు ధరించాలి. శుభ్రమైన స్థలాన్ని ఎంచుకుని ఆ ప్రదేశాన్ని పూలతో దీపాలతో అలంకరించండి. శుభ్రమైన పీఠంపై కార్తికేయ విగ్రహాన్ని లేదా చిత్ర పటాన్ని ప్రతిష్టించండి. పూజకు అవసరమైన నీరు, పాలు, పెరుగు, నెయ్యి, తేనె, పంచదార, చందనం, అక్షతం, పుష్పాలు, ధూపం, దీపం, నైవేద్యం మొదలైన వాటిని సేకరించండి. కార్తికేయ స్వామి ముందు నెయ్యి దీపం వెలిగించండి. గంగాజలం, పాలు, పెరుగు, నెయ్యి, తేనె, పంచదారతో కార్తికేయుడిని అభిషేకించండి. దేవుడికి చందనం, అక్షతలు సమర్పించండి. దేవుడికి పూలు సమర్పించడం, తామరపువ్వులను సమర్పించడం విశేషంగా భావిస్తారు. దేవుడికి పండ్లు, స్వీట్లతో పాటు ఆహార పదార్ధాలను నైవేద్యంగా సమర్పించండి. కార్తికేయుడిని పూజిస్తూ.. మంత్రాలను జపించండి.. ఓం షడాననాయ నమః, ఓం స్కంద దేవాయ నమః, ఓం శరవణభవాయ నమః, ఓం కుమారాయ నమః. సుబ్రహ్మణ్య స్వామికి హారతి ఇవ్వండి. స్కంద షష్ఠి శీఘ్ర కథను పఠించండి. పూజ సమయంలో మనస్సును ప్రశాంతంగా ఉంచుకోండి. సుబ్రహ్మణ్యస్వామిని భక్తితో స్మరించుకుంటూ ఉండండి. పూజ సమయంలో ఎలాంటి వివాదాలు, గొడవలు పెట్టుకోవద్దు. ఉపవాస సమయంలో మాంసాహారం, మద్యం సేవించవద్దు. స్కంద షష్ఠి ప్రాముఖ్యత : స్కంద షష్ఠి అనేది హిందూ మతం ముఖ్యమైన పండుగ. ఈ రోజు కార్తికేయకు అంకితం చేయబడింది. ఈ పండుగను సాధారణంగా కార్తీక మాసంలోని శుక్ల పక్షం షష్ఠి తిథి రోజున జరుపుకుంటారు. ఈ రోజున కార్తికేయుడిని పూజించిన భక్తులకు ధైర్యం, తెలివి, విజయం సొంతం అవుతుంది. ఈ రోజున కార్తికేయుడిని పూజించడం వల్ల దుష్టశక్తులు నశిస్తాయని నమ్మకం ఉంది. కార్తికేయుని అనుగ్రహం వల్ల జీవితంలో సుఖసంతోషాలు, శ్రేయస్సు లభిస్తాయి. సంతానం కోసం ఈ రోజున ఉపవాసం ఉండి సుబ్రహ్మణ్యస్వామిని పూజించడం వలన అనుగ్రహం కోరిక తీరుతుందని నమ్మకం.

# టెక్నాలజీ ప్రపంచంలో స్కిల్స్ చాలా అవసరం!!

● శిక్షణలో మెళకువలు నేర్చుకోండి ● రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్





పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 2 (వార్తాప్రభ ప్రతినిధి)నేటి టెక్నాలజీ ప్రపంచంలో స్కిల్స్ చాలా అవసరం అని అన్నారు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్. ఈ మేరకు గురువారం గోదావరిఖని తిలక్ నగర్ ప్రాంతంలో గల సింగరేణి స్కిల్ డెవలప్మెంట్ సెంటరులో ఎమ్.ఎస్.ఎం.ఈ. ఆధ్వర్యంలో కంప్యూటర్, డిటిపి శిక్షణ తరగతులను ప్రారంభించారు ఎమ్మెల్యే. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...... శిక్షణలో మెళకువలు నేర్చుకొని ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పొందాలని అన్నారు. అనంతరం సింగరేణి ఆర్జీ1 జనరల్ మేనేజర్ మాట్లాడుతూ.... కంప్యూటర్, డిటిపి శిక్షణ తరగతులను 25 మందికి 45 రోజులపాటు అందించినట్లు తెలిపారు. సదా అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే తిలక్ నగర్ ఏరియాలో ఏర్పాటు చేయబోతున్న పార్కు స్థలంలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టూ జిఎం గోపాల్ సింగ్, డిప్యూటీ జనరల్ మేనేజర్ (పర్సనల్) కిరణ్ బాబు, హనుమంతరావు, ఆంజనేయ ప్రసాద్, వరప్రసాద్, కర్ణ, కాంగ్రెస్ నాయకులు పెద్దెల్లి ప్రకాష్, మహంకాళి స్వామి, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# 30 రోజులకే ఎన్ను వచ్చిన వరి పొలాల పరిశీలన



చేజర్ల జనవరి 02 (వార్తాప్రభ) పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా వరి రకం కేఎన్ఎం 1638 నాటిన 30 రోజులకే ఎన్ను తీస్తున్నాయని తెలిపిన రైతుల పొలాలను గురువారం పరిశీలించడం జరిగింది. కేఎన్ఎం 1638,ఆర్ఎన్ఆర్ 15048 రకాలు నవంబర్ 15 నుండి డిసెంబర్ 15 తేదీ లోపల నారు పోసుకుని 25 రోజుల నారుని నాటుకోవాలి. ముందుగా నారు పోసిన వరిలో ఈ విధంగా ఎన్ను రావడం జరిగింది.ఈ రకాలకు ఎండ ఎక్కువగా అవసరం. అంతే కాకుండా ఈమధ్య అంతా వాతావరణం వానలు వస్తూ మబ్బులు పట్టి ఉన్న సమయంలో ఈ విధంగా వచ్చిందని తెలిపారు.దీనికి ఎకరాకు ఒక బస్తా యూరియా బురద పదునులో చల్లాలి. తర్వాత వారం రోజులకు ఒక బస్తా యూరియా అర బస్తా పొటాష్ చల్లితే పక్కన కొత్త పిలకలు వచ్చి సమానంగా ఎన్నులు వస్తాయని మండల వ్యవసాయ అధికారి శశిధర్ రైతులకు సూచనలు ఇచ్చారు.

# పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ ప్రధానోపాధ్యాయులకు శిక్షణ




చేజర్ల జనవరి 02 (వార్తాప్రభ) మండలంలోని అన్ని పాఠశాలల ఎస్.ఎం సి చైర్మన్ మరియు ప్రధానోపాధ్యాయులకు ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని గురువారం ఉదయం 9 గంటలకు చేజర్ల జడ్.పి.ఉన్నత పాఠశాల నందు ఏర్పాటు చేయడమైనది.ఈ మండల స్థాయి శిక్షణలో పాఠశాల యాజమాన్య కమిటీ విధులు బాధ్యతలు బాలల హక్కులు పాఠశాలల అభివృద్ధి ప్రజల భాగస్వామ్యం మొదలైన అంశాలపై డిస్ట్రిక్ రిసోర్స్ పర్సన్స్ శిక్షణ ఇవ్వడం జరిగిందని ఇక్కడ శిక్షణ తీసుకున్నవారు 4వ తేదీ పాఠశాల స్థాయిలో ఎస్ఎంసి సభ్యులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని మండల ద్వితీయ విద్యాశాఖాధికారి డి.సి.మస్థానయ్య తెలియ జేసారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు హైమావతి డిఆర్పిలు సుబ్రహ్మణ్యం రమణయ్య మరియు ప్రధానోపాధ్యాయు లు ఎస్ఎంసి చైర్మన్ లు పాల్గొన్నారు.

# 18 ఏళ్ళు నిండిన వారు లైసెన్స్ కలిగి ఉండాలి

## -జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

రాజన్న సిరిసిల్ల, జనవరి 02:(వార్తాప్రభ) రాజన్న సిరిసిల్ల జిల్లాలో 18 సంవత్సరాలు నిండి డ్రైవింగ్ వచ్చిన ప్రతి ఒక్కరికి లైసెన్స్ ఉండాలనే ఉద్దేశ్యంతో జిల్లాలోని యువతి యువకులకు జిల్లా పోలీస్ శాఖ,రోడ్ రవాణా శాఖ ఆధ్వర్యంలో రెండవ దశ లైసెన్స్ మెళ నిర్వహించగా 700 వరకు దరఖాస్తులు రావడం జరిగిందని, వారందరికీ దశల వారిగా ఆన్లైన్ పరీక్ష నిర్వహించి, ఉత్తీర్ణత సాధించిన వారికి లర్నింగ్ లైసెన్స్ లు జారీ చేసి నెల రోజుల వ్యవధిలో డ్రైవింగ్ టెస్ట్ నిర్వహించి డ్రైవింగ్ లైసెన్స్ జారీ చేయడం జరుగుతుందనని ఎస్పీ కహిల్ మహాజన్ తెలిపారు. ఆర్టీవో కార్యాలయంలో వివిధ పోలీస్ స్టేషన్ల నుండి వచ్చిన 30 మందికి లైసెన్స్ టెస్ట్ లు నిర్వహించి లర్నింగ్ లైసెన్స్ లు అందజేయడం జరిగిందని ఎస్పీ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో ద్విచక్ర వాహనం లేని ఇల్లు లేదని,వాహనం ఉన్నా చాలా మంది డ్రైవింగ్ లైసెన్స్ లేకుండానే వాహనాలతో రోడ్లపైకి వస్తున్నారు. లైసెన్స్ లేకుండా వాహనం నడిపేవారికి రోడ్డు భద్రతపై అవగాహన సరిగా లేకపోవడంతో ప్రమాదాల బారిన పడుతున్నారు. అదేవిధంగా లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపి ప్రమాదాల భారిన పడినప్పుడు వారికి వచ్చే వారికి వచ్చే ప్రమాద భీమా వర్తించదు అన్నారు.జిల్లాలో డ్రైవింగ్ వచ్చిన వారికి లైసెన్స్ ఉండాలనే ఉద్దేశ్యంతో యువతి యువకులకు జిల్లా పోలీస్ శాఖ, జిల్లా రోడ్ రవాణా శాఖ ఆధ్వర్యంలో లైసెన్స్ మెళ నిర్వహించగా 700 దరఖాస్తులు రావడం జరిగిందని, వారికి డ్రైవింగ్ లైసెన్స్ ఆన్లైన్ టెస్ట్ కి సబధించిన పరీక్ష పై అవగాహన కల్పించి, వారితో నిర్ణిత రుసుముతో ఆన్లైన్ లో స్లాట్ బుక్ చేపించి ఆర్టీవో కార్యాలయంలో వివిధ పోలీస్ స్టేషన్ల నుండి వచ్చిన 30 మందికి డ్రైవింగ్ లైసెన్స్ కి ఆన్లైన్ లర్నింగ్ టెస్ట్ సంబంధించిన పరీక్ష నిర్వహించి, ఉత్తీర్ణత పొందిన వారికి లర్నింగ్ లైసెన్స్ కు అందజేయడం జరిగిందని అన్నారు. మిగతా వారికి విడుతాల వారిగా పిలవడం జరుగుతుందనిఅన్నారు.

# పర్యాటకాభివృద్ధిలో భాగంగా చేనేతకు చేయూతనిస్తామన్న మంత్రి కందుల దుర్గేష్

● రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ను కలిసిన బీసీ సంక్షేమం, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత ● హస్తకళలు, చేనేతకు పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు పర్యాటక శాఖతో కలిసి నడుస్తామని మంత్రి సవిత విజ్ఞప్తి ● టూరిజం సర్క్యూట్ ల ఏర్పాటులో భాగంగా హ్యాండ్ లూమ్ క్లస్టర్ లను అభివృద్ధి చేయాలని, హస్తకళలకు ప్రాచుర్యం కల్పించాలని మంత్రి దుర్గేష్ ను కోరిన మంత్రి సవిత..సానుకూలంగా స్పందించిన మంత్రి కందుల దుర్గేష్ ● రాష్ట్రంలో లేపాక్షి, ఆప్కో, చేనేత వస్త్రాల అమ్మకాలు పెరిగేందుకు తమ వంతు కృషి చేస్తామన్న మంత్రి దుర్గేష్

అమరావతి:జనవరి 2 (వార్తాప్రభ ప్రతినిధి) పర్యాటకాభివృద్ధిలో భాగంగా పెద్ద ఎత్తున రాష్ట్రంలో టూరిజం సర్క్యూట్ లు ఏర్పాటు చేస్తున్న క్రమంలో అందులో భాగంగా హ్యాండ్ లూమ్ క్లస్టర్ ను అభివృద్ధి చేయాలని, హస్తకళలకు ప్రాచుర్యం కల్పించాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ను బీసీ సంక్షేమం, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత కోరారు. గురువారం కేబినెట్ సందర్భంగా రాష్ట్ర సచివాలయానికి విచ్చేసిన మంత్రి కందుల దుర్గేష్ ను సచివాలయం రెండో బ్లాక్ మొదటి ఫ్లోర్ లోని ఛాంబర్ కు వెళ్లి మంత్రి సవిత మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సవిత చేనేత, జౌళి శాఖకు సంబంధించిన కొన్ని ప్రతిపాదనలను మంత్రి దుర్గేష్ కు వివరించారు. ఇటీవల కూటమి ప్రభుత్వం నూతన పర్యాటక పాలసీ 2024-29 ప్రకటించిన నేపథ్యంలో తదనుగుణంగా రాష్ట్రంలో టూరిజం సర్క్యూట్ లను అభివృద్ధి చేస్తోంది.. ఈ నేపథ్యంలో చేనేతకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు పర్యాటక శాఖతో కలిసి ముందుకు వెళ్లేందుకు సహకరించాలని మంత్రి సవిత కోరారు. ప్రధానంగా టూరిజం సర్క్యూట్ లలో భాగంగా సమీపంలోని హ్యాండ్ లూమ్ క్లస్టర్ ను అభివృద్ధి చేసేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అంతేగాక స్థానికంగా ఉండే హస్తకళలకు ప్రాచుర్యం కల్పించాలని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ ను కోరారు. తద్వారా నేతన్నలకు, హస్త కళాకారులకు అండగా నిలిచేందుకు ఉపకరిస్తుందన్నారు. అందుకు మంత్రి దుర్గేష్ సుముఖంగా స్పందించారు. హస్తకళలను, చేనేతను ప్రోత్సహించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపైనా ఉందని మంత్రి దుర్గేష్ అన్నారు. రాష్ట్రంలో లేపాక్షి, ఆప్కో, చేనేత వస్త్రాల అమ్మకాలు పెరిగేందుకు తమ వంతు కృషి చేస్తామని మంత్రి దుర్గేష్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.మంత్రి కందుల దుర్గేష్ ను కలిసిన వారిలో హ్యాండ్ లుమ్స్ అండ్ టెక్స్ టైల్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ కె. సునీత, ఐఏఎస్, చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖా రాణి, ఐఏఎస్, ఎండీ తదితరులు ఉన్నారు.



# గోపికా గీతం



(తిరుప్పావై)

ధనుర్మాస స్నాన, వ్రత సంకీర్తనం

## పదనెనిమిదవ పాశురం:

"ఉన్దు మదకళిత్త! నోడాద తోళ్వలియన్
నన్ద గోపాలన్ మరుమగళే ! నప్పిన్నాయ్ !
కన్దమ్ కమళుమ్ కుళలీ ! కడై తిరవాయ్
వన్దెజ్ఞమ్ కోళి అళైత్తనకాణ్ మాదవి
ప్పన్దల్ మేల్ పల్ కాల్ కుయిలి నజ్ఞల్ కూవినగాణ్
పన్దార్ విరలి ! ఉన్ మైత్తునన్ పేర్పాడ
చెన్దామరైక్కైయాల్ శీరార్ వళై యొళిప్ప
వన్దు తిరువాయ్ మగిళిందేలొ రెమ్బావాయ్."

**వివరణ** :ఓ యాదవ కైరవి!మదగజములతో సమానమైన బలం కలిగి, యుద్ధంలో ప్రతికూలులను వెనక్కు నెట్టగల శక్తి ఉన్న యోధురాలా!నందగోపుని కోడలు, పరిమళించే కేశరాశిని కలిగిన ఓ నప్పిన్న పిరాట్టీ!ఇప్పుడు తలుపు తెరవండి, మమ్మల్ని లోనికి అనుమతించండి.తెల్లవారినదని సూచిస్తూ కోళ్ళు కూస్తున్నాయి.జాజి పందిరి మీద గుంపులుగా కూర్చున్న కోకిలలు మధుర గానముతో కాలాన్ని ఆహ్వానిస్తున్నాయి.తెల్లవారింది, మమ్మల్ని మీ బావగారిని కీర్తించేందుకు అనుమతించండి.బంతిని చేతిలో పట్టుకున్న ఓ యదుభామా!సంతోషంతో లేచి, నడిచి వచ్చి, నీ ఎర్రతామర చేతులతో అందమైన చేతి కంకణాలను గల్లుమని శబ్దం చేస్తూ తలుపు తెరువు. మేము ఆ దివ్యసేవలో పాల్గొనగోరుతున్నాము.

**సందేశం:** ఈ పాశురం భక్తుల పిలుపు మరియు దైవసేవలో ఆహ్వానాన్ని ప్రతిబింబిస్తుంది.1. ఆలస్యం విడిచి, దైవ సేవలో నిమగ్నమవ్వాలని ప్రోత్సహిస్తుంది.2. దైవానుభూతి పొందడానికి, శ్రద్ధ మరియు సమష్టి గానం ప్రధానమైనవి.3. భక్తి భావంతో కీర్తించడం ద్వారా, దైవసన్నిధిని పొందగలమనే విశ్వాసం ఇక్కడ వ్యక్తమవుతుంది.

**భక్తుల పిలుపు:** ఓ నప్పిన్న పిరాట్టీ! మేము మీ బావగారిని గానం చేయడానికి వచ్చాము.తలుపు తెరచి, మమ్మల్ని లోనికి అనుమతించండి. దైవానందాన్ని అనుభవిద్దాం!

ఆండాళ్ తిరువడిగలే శరణం

రచయిత - వై.ఎస్. యాదవ్,
చైర్మన్, జై యాదవ్ జై మాధవ్ ట్రస్ట్.

# ఆఫ్టర్ మ్యారేజ్ అమ్మడికి ఫస్ట్ షాక్..!



మహానటి తో నేషనల్ వైడ్ గా క్రేజ్ తెచ్చుకున్న కీర్తి సురేష్ బాలీవుడ్ లో బేబీ జాన్ తో ఎంట్రీ ఇచ్చింది. కోలీవుడ్ లో సూపర్ హిట్ అయిన దళపతి విజయ్ తెరి సినిమాకు రీమేక్ గా బేబీ జాన్ వచ్చింది. వరుణ్ ధావన్, కీర్తి సురేష్ జంటగా ఈ సినిమా చేశారు. ఐతే బాలీవుడ్ ఎంట్రీతో కెరీర్ మరింత స్ట్రాంగ్ చేసుకోవాలని అనుకుంది కీర్తి సురేష్. కాకపోతే అమ్మడి ప్లాన్ రివర్స్ అయ్యింది. రీసెంట్ గా రిలీజైన బేబీ జాన్ సినిమా ఆడియన్స్ అంచనాలను అందుకోలేదు. ఫలితంగా సినిమా బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టింది. ఈమధ్యనే తన బోయ్ ఫ్రెండ్ ఆంటోనిని పెళ్లాడింది కీర్తి సురేష్. పెళ్లైనా కూడా సినిమా ప్రమోషన్స్ లో పాల్గొని ఆశ్చర్యపరచింది. ఐతే కీర్తి సురేష్ కి పెళ్లైన తర్వాత ఫస్ట్ షాక్ తగిలింది. బేబీ జాన్ రిజల్ట్ అమ్మడు ఇలా ఉంటుందని గెస్ చేయలేకపోయింది. బాలీవుడ్ లో సక్సెస్ కొడితే పెళ్లైనా సరే ఇక వరుస అవకాశాలు వస్తాయి కదా అని అనుకుంది కీర్తి బట్ ఆమె ప్లాన్ మొత్తం రివర్స్ అయ్యేలా చేసింది బేబీ జాన్. సౌత్ లో తన నటనతో ప్రేక్షకులను మెప్పిస్తూ వచ్చిన కీర్తి సురేష్ కథల ఎంపికలో కూడా తన స్పెషాలిటీ చాటుతూ వచ్చింది. ఐతే కీర్తి బాలీవుడ్ లో చేసిన మొదటి సినిమాకే తన గ్లామర్ ఎటాక్ తో సర్ ప్రైజ్ చేసింది. నార్త్ ఆడియన్స్ ని తన గ్లామర్ తో బుట్టలో వేసుకోవాలని చాలా పెద్ద ప్లానే వేసింది. కాకపోతే అది అంతగా వర్క్ అవుట్ కాలేదు. బేబీ జాన్ రిజల్ట్ తో పని లేకుండా కీర్తి సురేష్ కు బాలీవుడ్ ఆఫర్లు వస్తాయా లేదా అన్నది చూడాలి. ఇక పెళ్లి తర్వాత కెరీర్ కాస్త మందగిస్తుంది అన్నది తెలిసిందే. ఐతే బేబీ జాన్ ఇంపాక్ట్ కీర్తి సురేష్ మీద ఏ మేరకు ఉంటుంది అన్నది చూడాలి.

## టాలీవుడ్ నచ్చలేదా అమ్మడు..?

మలయాళ భామలు చాలా సహజంగా నటిస్తారు. అందుకే వారి అభినయం మన ఆడియన్స్ ని మెప్పిస్తుంది. ఈమధ్య మలయాళంలో యూత్ ఆడియన్స్ ఎక్కువగా ఇష్టపడ్డ కథానాయిక మమితా బైజు. ప్రేమ కథలతో అక్కడ యువతని ఆకట్టుకుంటున్న ఈ అమ్మడు ప్రేమలు సినిమాతో సౌత్ ఆడియన్స్ ని తన ఫ్యాన్స్ గా చేసుకుంది. ప్రేమలు అలా రిలీజ్ అవ్వగానే వెంటనే తమిళ్ లో ఛాన్స్ అందుకుంది. కోలీవుడ్ లో రెబల్ సినిమా చేసిన మమితా బైజు హార్ అనే ఆంథాలజీలో నటించింది. ఇక ప్రస్తుతం దళపతి విజయ్ సినిమాలో ఇంపార్టెంట్ రోల్ చేస్తున్న మమితా విష్ణు విశాల్ తో కూడా ఒక సినిమాలో నటిస్తుంది. ఈ రెండు సినిమాలతో తమిళ్ లో తన హవా కొనసాగించాలని చూస్తుంది. ఐతే మలయాళంలో ఇలా పాపులర్ అవగానే కోలీవుడ్ లో వరుస ఛాన్సులు వస్తున్నాయి. ఐతే ఇప్పటివరకు మమితా తెలుగు ఆఫర్ల గురించి ఒక్క న్యూస్ బయటకు రాలేదు. ఆమె దగ్గరకు అసలు కథలు రాలేదా లేదా అమ్మడే వాటిని రిజెక్ట్ చేసిందా అన్నది తెలియాల్సి ఉంది. ప్రేమలు సినిమాకు ముందు ఏడేళ్లుగా ప్రాజెక్ట్ లు చేస్తున్నా కూడా అమ్మడికి ఈ సినిమాతోనే క్రేజ్ వచ్చింది. ఐతే ప్రేమలు సూపర్ క్లిక్ అయినా కూడా అమ్మడికి టాలీవుడ్ నుంచి సరైన అవకాశాలు రాలేదని తెలుస్తుంది. ప్రేమలు సినిమాలో మమితా బైజు క్యూట్ లుక్స్ కి తెలుగు ఆడియన్స్ కూడా ఫిదా అయ్యారు.

# పూడ్చివేస్తుంటే....కళ్లప్పగిస్తున్నారు..!

● గడ్డమణుగు లో పూడ్చివేతకు గురవుతున్న దొర్లింత వాగు ● దశాబ్దాల నాటి మర్రిచెట్టు ను, తాటి చెట్లను సైతం నేలకూల్చారు ● లబోదిబోమంటున్న కల్లు గీత కార్మికుడు ● ఇదంతా రియల్ బ్రోకర్ల పనేనంటున్న గడ్డమణుగు గ్రామస్తులు ● వాగు ను పూడ్చి,మర్రివృక్షాన్ని నరికిన ● వారిపై చర్యలేవి.....?





**జి.కొండూరు,జనవరి 2 (వార్తాప్రభ) :** రియల్టర్ల ధన దాహానికి అడ్డూ అదుపు లేకుండా పోతోంది. వందల ఎకరాలకు సాగు నీరందించే వాగులు, కాలువలను పూడ్చి మరీ వెంచర్ల కు రహదారులు ఏర్పాటు చేస్తున్నారు.ఇంత జరుగుతున్నా ఇరిగేషన్,రెవిన్యూ అధికారులు చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారు.వాగులు, కాలువలు పూడ్చి వేస్తున్నారు మహాప్రభో అని గ్రామస్తులు నెత్తి నోరు బాదుకుంటున్నా రెండు శాఖ ల అధికారులకు మాత్రం కొంచమైన బాధ లేదన్నట్లుగా వ్యవహరిస్తుండటం గమనార్హం.ఇలాంటి సంఘటనే ఎన్టీఆర్ జిల్లా,జి.కొండూరు మండలం గడ్డమణుగు గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామ రెవిన్యూ పరిధిలోని దొర్లింత వాగు ఇటీవల పూడ్చివేతకు గురైంది.నలుగురోజుల క్రితం కొందరు వ్యక్తులు ఇరిగేషన్,రెవిన్యూ అధికారుల అనుమతులు లేకుండా జెసిబి లు పెట్టి ఇష్టానుసారంగా దొర్లింత వాగును పూడ్చారని గ్రామస్తులు ఆరోపించారు. ఇది రియల్ బ్రోకర్లు చేసిన పనేనని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దొర్లింత వాగు ను పూడ్చిన వారిపై సంబంధిత శాఖ అధికారులు చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.ము-ఖ్యం గా దొర్లింత వాగు కట్టపై దశాబ్దాల నాటి 'మర్రివృక్షాన్ని' అలాగే తాటి చెట్లను సైతం నేలకూల్చారని వాపోయారు. మర్రి వృక్షం కొమ్మలు, నరికిన తాటి చెట్లను దొర్లింత వాగులో పడవేశారు. కలపను మాత్రం పక్కన పెట్టి ఉంచారు.

**ప్రమాదకరంగా దొర్లింత వాగు :** గడ్డమణుగు లోయ శివారు అటవీ ప్రాంతంలో మొదలై గడ్డమణుగు గ్రామానికి ఆనుకుని పులివాగు వరకు ఉన్న దొర్లింత వాగు క్రమక్రమంగా కుచించుకుపోవడం(పూడ్చివేతకు గురవడం)తో వాగుపక్కనున్న పరిసర ప్రాంతాలు వరద ముంపుకు గురవుతు న్నాయి.గతేడాది ఆగస్టు,సెప్టెంబర్ లో వచ్చిన భారీ వర్షాల కారణంగా వాగులు వంకలు పొంగిపొర్లి భారీగా పంట నష్టం వాటిల్లన విషయం తెలిసిందే.అసలే కుచించుకుపోయిన దొర్లింత వాగును కొందరు తమ ఆర్థిక ప్రయోజనాల కోసం పూడ్చివేస్తే జరిగేనష్టం ఊహించలేనిదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు దొర్లింత వాగును పూడ్చిన వారిపై ఇరిగేషన్ అధికారులు చర్యలు తీసుకోకుండా మల్లగుల్లాలు పడుతున్న తెలిసింది.

ప్రస్తుత ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అని ప్రకటించడం తో మళ్లీ భూముల ధరలకు రెక్కలొచ్చాయి.ఎకరా భూమి కోట్లల్లో పలుకుతుండటంతో అడ్డదారుల్లో సంపాదించాలనే ఆశతో రియల్టర్లు సాగునీటి వాగులను సైతం వదలడంలేదు.వీరి ధనదాహానికి పంట పొలాలకు నీరందించే వాగులు, కాలువలు కనుమరుగవుతున్నాయి.ఓ వైపు వాగులు ,కాలువల పరిరక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నా మని ప్రభుత్వాలు ప్రకటిస్తున్నప్పటికి రియల్టర్ల ముందు అవి దిగదుడుపే అవుతున్నాయి. వివరాలలోకెలితే......

**ఇరిగేషన్ ఏఈ వివరణ :**
గడ్డమణుగు గ్రామంలో దొర్లింత వాగు ను పూడ్చిన విషయంపై ఇరిగేషన్ ఏఈ ని వివరణ కోరగా...తాను ఎలాంటి పర్మిషన్ ఇవ్వలేదని,వాగును పూడుస్తుంటే వెళ్లి ఆపడం జరిగిందని తమ సిబ్బంది ద్వారా తెలిసిందని, నేను స్వయంగా వెళ్లి వాగు ను ఎక్కడ వరకు పూడ్చారో పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని వెల్లడించారు.

**తాటి చెట్లు నరకారయ్యా...నా.. జీవనాధారం పోయింది**
-గీత కార్మికుడు కాగితాల శ్రీను



కల్లు గీత కార్మికుడిగా జి.కొండూరు గ్రామానికి చెందిన కాగితాల శ్రీను అను నేను దొర్లింతవాగు కట్టపై వున్న తాటి చెట్లు నుంచి మూడు దశాబ్దాలుగా కల్లు గీసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుం టున్నాను.ఎవరో రియల్టర్లంట అక్కడెక్కడో పొలం కొన్నారంట.ఆ పొలానికి దారి కోసమని నాలుగు గజాల మేర దొర్లింత వాగును పూడ్చారు. వాగును పూడ్చే క్రమంలో ప్రతిరోజు నేను కల్లు గీసుకునే తాటి చెట్లను కూడా మొదటి కాంత నరికేశారు. చెట్టుకు వున్న కల్లు కుండలు కూడా పగిలిపోయాయి.ఇప్పుడు నాకు జీవనాధారం పోయింది.నాకు న్యాయం జరగాలి.

**దొర్లింత వాగు పూడ్చి చెట్లు నరికారని కేసు కూడా పెట్టాం:**
-ఎస్. గోపి, గడ్డమణుగు గ్రామం



ప్రభుత్వ అనుమతులు లేకుండా దొర్లింతవాగు ను పూడ్చడమే కాకుండా ఏళ్ల తరబడి నాటి మర్రి వృక్షాన్ని, తాటి చెట్లను నరికినందున జి.కొండూరు పోలీస్ స్టేషన్లో కల్లుగీత కార్మికుడితో కలిసి కేసు కూడా పెట్టాము. అధికారు లు కూడా చర్యలు తీసుకోవడం లేదు.

## శ్రీ సాయికృష్ణ ఫర్టిలైజర్స్ ఎరువుల షాపులో తనిఖీలు

● స్థానిక వ్యవసాయ అధికారులతో కలిసి తనిఖీలు నిర్వహించిన ఏడిఏ ఆర్.గంగాధరరావు



**మైలవరం,జనవరి 2 (వార్తాప్రభ) :** మండలంలోని చంద్రాల గ్రామంలో శ్రీ సాయికృష్ణ ఫర్టిలైజర్స్ ఎరువుల షాపులో సహాయ వ్యవసాయ సంచాలకులు ఆర్.గంగాధరరావు, మరియు వ్యవసాయ అధికారి ఎన్.ఎస్ ప్రవీన్ కుమార్ స్థానిక వ్యవసాయ అధికారులతో కలిసి గురువారం తనిఖీ లు నిర్వహించారు.ఈ తనిఖీ లో ఎరువుల రిజిస్టర్లు, లైసెన్సు కాపీలు తనిఖీ నిర్వహించి బయోస్టిములెంట్స్ కు సంబంధించిన ఉత్పత్తులకు సరైన పత్రాలు సమర్పించని అలాగే రిజిస్టర్లు అప్డేట్ చేయని కారణంగా మొత్తం రూ. 33,04, 875 విలువగల బయోఉత్పత్తు ల అమ్మకాలు వెంటనే నిలుపుదల చేయాలని ఫెర్టిలైజర్ షాప్ యాజమాన్యాన్ని ఆదేశించారు.ఈ కార్య క్రమంలో ఏవో కె.సంధ్యారాణి, ఏఈవో పాల్గొన్నారు.

## ఉపాధి కోల్పోయిన వితంతు మహిళ



**కంచికచర్ల,జనవరి 2 (వార్తాప్రభ) :** అధికారుల స్వార్థపూరిత కారణంగా ఓ వితంతు మహిళా ఉపాధి కోల్పోయిన వైనం కంచికచర్ల మండలం గండేపల్లి లో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన వితంతు మహిళా గట్టి గుండె ఇందిరా సుమారు ఏడు సంవత్సరాలుగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఆయాగా పనిచేస్తుంది. ప్రభుత్వం ఇచ్చే కొద్దిపాటి వేతనంతో పాటు తన పెన్షన్తో జీవితాన్ని గడుపుతున్న ఆమె ను అధికారుల తమ స్వార్థానికి గాను ఎటువంటి సమాచారం లేకుండా విధులు నుండి తొలగించారు. దీంతో ఆవేదనకు గురైన ఆమె పాఠశాలలోని ప్రధానోపాధ్యాయిని గది ఎదుట ఆందోళనకు దిగింది. అధికారుల స్వార్థమా? పాలకుల స్వప్రయోజనము గాని ఆ వితంతు మహిళ ఉపాధి కోల్పోయింది. అధికారులు, పాలకులు స్పందించి ఆ మహిళకు ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## 4వ తేదీ నుండి చేనేత వస్త్ర ప్రదర్శన అమ్మకం - 2025

**కాకినాడ,జనవరి 2 (వార్తాప్రభ) :** చేనేత ఉత్పత్తుల మార్కెటింగ్,ప్రచారంలో భాగంగా,చేనేత,జౌళి శాఖ,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ఆర్ఎంటి ఫంక్షన్ హాల్, కోసూరివారి వీధి, కాకినాడలో "చేనేత వస్త్ర ప్రదర్శన అమ్మకం – 2025" ఈ నెల 4వ తేదీ నుండి 11 తేదీ వరకు ఉ.11.00 గం. నుండి రా. 9.00 గం. వరకు నిర్వహింపబడునని ,ఈ వస్త్ర ప్రదర్శన శనివారం ఉ. 11.30 ప్రారంభించడం జరుగుతుందని, కాకినాడ జిల్లా కలెక్టరు షన్మోహన్ సగిలి తెలిపారు. ఈ కార్యక్రమంలో జి.రేఖా రాణి, కమీషనర్, చేనేత, జౌళి శాఖ, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం విశిష్ట అతిథిగా పాల్గొంటారని అన్నారు.వివిధ రకాల చేనేత వస్త్రాలను ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రాల్లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఒకటి. 1,77,447 నేత కార్మికులు చేనేత పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్లోని చేనేత పరిశ్రమ తరతరాలుగా అభివృద్ధి చెందిన గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని కలిగి ఉంది. ఇది ఎల్లప్పుడూ జీవనోపాధి కార్యకలాపం మానవ సృజనాత్మకతను ప్రదర్శించే మార్గం అనే ప్రత్యేక లక్షణాలను కలిగి ఉంది. ప్రతి జిల్లాకు దాని స్వంత విలక్షణమైన రకాలు ఉన్నాయి,వీటిని స్థానిక నేత కార్మికులు ఉత్పత్తి చేస్తారు. రాష్ట్రంలోని 35 చేనేత రకాల ఉత్పత్తులను '%ాణబ్రా%' ఉత్పత్తులుగా గుర్తించారు. ఉప్పాడ జమధాని చీరలు, మంగళగిరి చీరలు, వెంకటగిరి చీరలు,ధర్మవరం సిల్కుచీరలు, పావడలు భౌగోళిక గుర్తింపు (G.I) పొందాయి, ఇవి ఈ ప్రాంతం యొక్క శక్తివంతమైన సంస్కృతిక, కళాత్మక సంప్రదాయాలను ప్రతిబింబిస్తాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేనేత కార్మికుల, చేనేత పరిశ్రమల సంక్షేమం,అభివృద్ధికి కట్టుబడి ఉంది. భారత ప్రభుత్వ సమన్వయంతో నేత కార్మికుల అభ్యున్నతికి వివిధ పథకాలను అమలు చేస్తోంది. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం, చేనేత, జౌళి శాఖ పరిశ్రమకు అనుసంధానించబడిన వివిధ సంస్థలతో కలిసి పని చేస్తోంది. వారికి నిరంతర పనిని అందించడానికి వారి ఉత్పత్తులను మార్కెటింగ్ చేయడానికి మరియు వాటి ప్రచారానికి అవసరమైన చర్యలను తీసుకుంటోంది. ఈ ప్రదర్శనలో రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన వివిధ జిల్లాల చేనేత,పట్టు వస్త్రాలతో, కాటన్, మెర్సిడై జెడ్, సికో చీరలు,పొందూరు ఖాదీ చీరలు,షర్టింగ్, విజయనగరం లుంగీలు, దుప్పట్లు ,అనకాపల్లి సిల్క్ చీరలు,కోనసీమ కాటన్ చీరలు,ఉప్పాడ జంధాని చీరలు, ఏలూరు కార్పెట్లు, పెడన కలంకారీ చీరలు, బందరు చీరలు, మంగళగిరి కాటన్ చీరలు,డ్రస్ మెటీరీయల్,లుంగీలు, దుప్పట్లు, కుప్పడం చీరలు, డ్రస్ మెటీరీయల్,వెంకటగిరి కాటన్, సిల్క్ చీరలు, శ్రీకాళహస్తి పెన్ కలంకారీ చీరలు, ధర్మవరం సిల్కు,ఎమ్మిగనూరు దుప్పట్లు, కోడుమూరు గద్వాల చీరలు, ఉరవకొండ సిల్క్ చీరలు,వంటి వివిధ రకాల వస్త్రాలతో పాటు వివిధ రాష్ట్రాలలో లోని ప్రసిద్ధిగాంచిన వస్త్రాలు, హస్తకళా ఉత్పత్తులు (85) స్టాళ్ళలో అందుబాటులో ఉంటాయి. కాకినాడ ప్రజలు ఈ చేనేతలను ఒకే చోట పొందే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,మన పురాతన సాంప్రదాయ చేనేత కళాకృతులను హస్త కళా ఉత్పత్తులను ప్రత్యక్షంగా నిలబెట్టడానికి కృషి చేస్తున్న చేనేత, హస్తకళ కార్మికులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తు ఈ సదవకాశాన్ని కాకినాడ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కాకినాడ జిల్లా కలెక్టర్ కోరారు .

## సీఎం సహాయనిధి చెక్కులు అందజేత

● నియోజకవర్గానికి రూ.34.92 లక్షల సిఎంఆర్ఎఫ్ చెక్కులు,రూ.9.30 లక్షల ఎల్.ఓ.సి లు మంజూరు ● లబ్దిదారులకు చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే కృష్ణప్రసాదు




**మైలవరం,జనవరి 2 (వార్తాప్రభ) :** మైలవరం నియోజకవర్గంలో 56 మంది కి ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం ఆర్ఎఫ్) నుంచి రూ.34.92 లక్షల ఆర్థిక సాయం మంజూరైంది. మరో 5 గురికి లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్.ఓ.సి) కింద రూ.9.30 లక్షలు మంజూరయ్యా యి.మైలవరం మరియు విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు లబ్ధిదారులకు చెక్కులు, ఎల్.ఓ. సి లు అందజేశారు.వీటితోపాటు సీఎం చంద్రబాబు నాయుడు సందేశ పత్రాలను కూడా లబ్ధిదారులకు అందజే శారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణ ప్రసాదు లబ్ధిదారులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.అనారోగ్యానికి గురై ఆసుపత్రులలో చికిత్స చేయించుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఆర్థిక సాయం మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు.వీటిని సద్వినియోగం చేసుకోవాలని వారికి సూచిం చారు.రెడ్డిగూడెం మండలంలో 10 మందికి రూ.4.63 లక్షలు, మైలవరం మండలంలో 13 మందికి రూ.10.47 లక్షలు, జి.కొండూరు మండలంలో 17 మందికి రూ.7.84 లక్షలు, కొండపల్లి మున్సిపాలిటీలో 5 గురికి రూ.2.80 లక్షలు, ఇబ్రహీంపట్నం మండలంలో 6 గురికి రూ.6.88 లక్షలు, విజయవాడ రూరల్ మండలంలో 5 గురికి రూ.2.28 లక్షలు సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరయ్యాయి. నియోజకవర్గంలో ఎల్.ఓ.సి నుంచి 5 గురికి రూ.9.30.లక్షలు మంజూరయ్యాయి. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఎన్డీఏ కూటమి నేతలు తదితరులు పాల్గొన్నా రు.

## ఉత్తమ ఫలితాలు సాధించే లక్ష్యం నెరవేర్చేందుకే స్టడీ మెటీరియల్ అందించాం

● వైభవ్ జ్యూయలరీ అధినేత కె.వి నాగేశ్వరరావు



**విస్సన్నపేట,జనవరి 2 (వార్తాప్రభ) :** స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ప్రతి విద్యార్థి ఉత్తమ ఫలితాలు సాధించే లక్ష్యంగా అడుగులు వేయాలనే సంకల్పంతో స్టడీ మెటీరియల్ అందించామని వైభవ్ జ్యూయలరీ అధినేత కుక్కడపు వెంకట నాగేశ్వరరావు తెలియజేశారు . 19 49 సంవత్సరంలో ప్రారంభించిన ఈ జిల్లా పరిషత్ హై స్కూల్ నందు నాలుగు తరాలు వాళ్లు కూడా చదువుకున్న వారు ఉన్నారన్నారు. ఇక్కడ విద్యను ఆర్జించిన విద్యార్థిని విద్యార్థులు దేశ విదేశాలలో ఉన్నత స్థాయిలో ఉన్నారని మనదేశంలో ఇటు పారిశ్రామిక రంగంలో అటు రక్షణ రంగంలోనూ సేవలందిస్తున్నారని అంతేగాక ఐఏఎస్ ఐపీఎస్ ఐఆర్ఎస్ ఐ ఎఫ్ ఎస్ రంగాలతో పాటు గెజిటెడ్ నాన్ గెజిటెడ్ సేవలతో పాటు రాజకీయ రంగంలో ఇటు వ్యవసాయ రంగంలో కూడా అత్యున్నత సేవ అందించడం అవార్డులు సాధించడం జరుగుతున్నది అన్నారు. వారందరినీ ఆదర్శంగా తీసుకొని స్టడీ మెటీరియల్ ద్వారా ఉత్తమ ఫలితాలను సాధించి కన్నవారికి పెరిగిన ఊరికి చదువుకున్న మీ మా మన జిల్లా పరిషత్ హై స్కూల్ కు మంచి పేరు తేవాలని మనసా వాచా కర్మణా అంతఃకరణ శుద్ధిగా ఆత్మ ప్రబోధానుసారం కోరుకుంటున్నాను అన్నారు.

## వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి స్వాగతిస్తాం



**మంగళగిరి,జనవరి 2 (వార్తాప్రభ) :** ప్రజా ఆరోగ్య వేదిక, మంగళగిరి వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి సాధన కమిటీ ఆధ్వర్యంలో గత పది సంవత్సరాలుగా జరిపిన పోరాటం వలన రాష్ట్ర మంత్రి, మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేష్ వంద పడక ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి అన్ని పనులు వేగంగా పూర్తి చేయడానికి గురువారం మంగళగిరి పట్టణంలోని డాక్టర్ కెవిఎస్ సాయి ప్రసాద్ ఆసుపత్రిలో ప్రజా ఆరోగ్య వేదిక, మంగళగిరి వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి సాధన కమిటీ జరిగిన సమావేశంలో ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తీర్మానించినట్లుగా ప్రజా ఆరోగ్య వేదిక రాష్ట్ర గౌరవ అధక్షులు డాక్టర్ కెవిఎస్ సాయి ప్రసాద్, మంగళగిరి వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి సాధన కమిటీ కన్వీనర్ డాక్టర్ మాజేటి వంశీకృష్ణ మీడియాకు తెలిపారు. ఆసుపత్రి నిర్మాణానికి 52 కోట్లు మంజూరు చేయడం, అదేవిధంగా అన్ని వసతులతో చిన్నకాకాని క్యాన్సర్ హాస్పటల్ ప్రాంగణంలో 10 ఎకరాలలో నిర్మించడానికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి స్వాగతిస్తున్నామని తెలిపారు. జాతీయ రహదారి పక్కన వంద పడకల ఆసుపత్రి నిర్మాణం జరిగితే అందరికీ వైద్యం అందుబాటులోకి వస్తుందని ప్రభుత్వ ఆలోచనలను స్వాగతిస్తున్నామని చెప్పారు. నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించి వైద్య సేవలను పేద ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని వారు కోరారు. హాస్పటల్లో 72 పోస్టులను కూడా మంజూరు చేయడం జరిగిందని వారు తెలిపారు. అన్ని వసతులతో ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమావేశంలో ప్రజా ఆరోగ్య వేదిక మంగళగిరి డివిజన్ కన్వీనర్ ఏ జయరాజు, సభ్యులు ఎం నాగేశ్వరావు, పి బాలకృష్ణ, ఎస్ బాలకృష్ణ, ఎం రవి, మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రి 100 పడకల సాధన కమిటీ సభ్యులు డి నాగమణి, చిన్ని తిరుపతయ్య, ఏ ప్రభాకర్, ఎం గోవర్ధన్ రావు, వి వెంకటేశ్వరరావు, వివి ప్రసాద్, బి సుందర్ రెడ్డి, టి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పెడన కలంకారీ కి పూర్వవైభవం తీసుకువద్దాం..

● కలంకారీ క్లస్టర్ ఏర్పాటుతో పదివేల కుటుంబాలకు లబ్ది....

● క్లస్టర్ ఏర్పాటుకు అనువైన స్థల పరిశీలన...... జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ....




**పెడన,జనవరి 2 (వార్తాప్రభ) :** కలంకారి క్లస్టర్ ఏర్పాటుతో పెడన కు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకు రావటం తో పాటు, ఆ రంగంలో ఉపాధి అవకాశాలను మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. మచిలీపట్నం రెవిన్యూ డివిజన్ పరిధిలోని పెడనలో కలంకారీ క్లస్టర్ ఏర్పాటుకు గురువారం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ రెవిన్యూ ,పరిశ్రమలు, మున్సిపల్ శాఖల అధికారులతో కలిసి అనువైన స్థలాన్ని పరిశీలించారు. పెడనలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆనుకునివున్న స్థలంతో పాటు, కంపోస్ట్ యార్డ్ సైట్ ను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ క్లస్టర్ ఏర్పాటుకు సుమారు 7 ఎకరాల స్థల విస్తీర్ణం అవసరం ఉంటుందన్నారు. క్లస్టర్ ఏర్పాటుతో కలంకారీ రంగంలో మెరుగైన ఉత్పాదకత సామర్థ్యం, ?? నాణ్యత, మార్కెటింగ్ సౌకర్యాలు మెరుగుపడతాయన్నారు. ప్రాచీన కాలం నుండి వస్తున్న సాంప్రదాయ పద్ధతులను పరిరక్షించుకోవడంతో ఈ రంగంలో కళాకారులకు మెరుగైన శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కలంకారి క్లస్టర్ దోహదపడుతుందని కలెక్టర్ డీ.కే. బాలాజీ అన్నారు. స్థల పరిశీల నలో కలెక్టర్ తో పాటు పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఆర్. వెంకట్రావు, మచిలీపట్నం ఆర్డీఓ కే.స్వాతి మున్సిపల్ కమిషనర్ ఎం. గోపాలరావు మున్సిపల్ వైస్ మహ్మద్ ఖాజా తహసిల్దార్ కే. అనిల్ కుమార్ ఉన్నారు.

## సుబ్బుకు అభినందనల వెల్లువ..



**కాకినాడ,జనవరి 2 (వార్తాప్రభ) :** నారా లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మండపాక సుబ్బుకు అభినందనలు వెల్లువెత్తాయి. నూతన సంవత్సర వేడుకల్ని సుబ్బు ఘనంగా నిర్వహించారు. ఫౌండేషన్ సభ్యులు, అభిమానులు గజమాలలు, బొకేలతో అభినందనలు తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన వారికి అల్పాహారవిందు ఏర్పాటు చేశారు.

## 'యమజాలీ..లవ్ మీ లైలా' సినిమా ప్రారంభం



**మైలవరం,జనవరి 2 (వార్తాప్రభ) :** ఎస్పి క్రియేషన్స్ పతాకంపై కె.మహేశ్వర నిర్మాత, డైరెక్టర్ సాయిపవన్ సుంకర తెరకెక్కించనున్న సినిమా 'యమజాలీ.. లవ్ మీ లైలా' రాజధాని అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో పూజలు చేసి సినిమా షూటింగ్ పనులు ప్రారంభించారు. తొలుత దర్శకుడు సాయిపవన్ సుంకర కు సినిమా స్క్రిప్టును నిర్మాత మహేశ్వర అందజేశారు. ఈ సందర్భంగా మహేశ్వర, సాయిపవన్ సుంకర మాట్లాడుతూ అత్యాశకుపోతే ఎలాంటి అనర్థాలు చోటు చేసుకుంటాయనేది ఈ సినిమాలో చక్కగా చూపించబోతున్నా మన్నారు.యమలోకం..వయా భూలోకం... యముడు (డూప్లికేట్) ప్రేమలో పడిన ఓ యువతి ఏ విధంగా మోసపోతుందనేది ఇతివృత్తంగా ఈ సినిమా ఆద్యంతం సాగుతుందన్నారు. యముడు వద్ద ఉన్న బంగారు గదను కాజేయాలనే ఆలోచనతో అతడి ప్రేమలో పడిన ఓ యువతి ఏ విధంగా మోసపోయింది, ఆ తర్వాత ఎలాంటి పరిణామాలు జరిగాయనే చాలా చక్కగా కథ సాగుతుందన్నారు. నాటి, నేటి తరాల మధ్య ఉన్న అవగాహనా లోపాలు–కొత్త ట్రెండ్గా జరుగుతున్న మోసాలు ఎలా జరుగుతున్నాయనేది కూడా ఈ సినిమాలో నేటి యువతకు ఒక సందేశాత్మకంగా తెలియజేయబో తున్నామన్నారు. సినీ రచయిత ఠాగూర్ బత్తిన, ధనుంజయ, బిగ్బ్యాంగ్ శ్రీనివాస్ తదితరులు పాల్గన్నారు.

# విస్తృత ప్రజాప్రయోజన పనులపై ప్రత్యేక దృష్టిపెట్టండి

● రైల్వేతో ముడిపడిన అంశాల్లో పురోగతిపై నిరంతర సమీక్ష ● ఉమ్మడి తనిఖీల ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేయండి ● డీపీఆర్‌లు, ప్రతిపాదనల రూపకల్పన ప్రక్రియ కీలకం ● జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ,జనవరి 2 (వార్తాప్రభ) :** జిల్లాలో విస్తృత ప్రజాప్రయోజనాలతో ముడిపడిన ప్రాజెక్టులపై ప్రత్యేక చొరవ చూపాలని, ఇందుకు సమన్వయ శాఖల అధికారులు దృష్టిసారించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో కలెక్టర్ లక్ష్మీశ.. జిల్లాలో ప్రస్తుతం జరుగుతున్న పనులు, భవిష్యత్తు ప్రాజెక్టులు, వాటిని చేపట్టే సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా తీసుకోవాల్సిన చర్యలపై విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్, రెవెన్యూ, దక్షిణ మధ్య రైల్వే, ఎన్‌హెచ్ఏఐ, జల వనరుల అభివృద్ధి, డ్రెయిన్లు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, గ్రామీణ నీటి సరఫరా తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. శాఖల వారీగా మంజూరైన పనులు, వాటిలో పురోగతి, భవిష్యత్తులో చేపట్టే పనులు తదితరాలపై సమీక్షించారు. వివిధ పనులకు సంబంధించి సమగ్ర ప్రాజెక్టు నివేదికలను (డీపీఆర్) త్వరితగతిన రూపొందించాలని, ఇందుకు అవసరమైన ఉమ్మడి తనిఖీల ప్రక్రియను పూర్తిచేయాలన్నారు. రైల్వేతో సంబంధమున్న పనుల పూర్తికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అమృత్ భారత్ పథకం కింద నిధులు మంజూరు, సత్తెనపల్లి–కొంపల్లి రైల్వే లైను తదితరాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. గుణదల రైల్వే ఓవర్ బ్రిడ్జ్, సింగ్‌నగర్ రైల్వే ఓవర్ బ్రిడ్జ్, వాంబే కాలనీ వద్ద డబుల్ లైన్ రైల్వే అండర్ బ్రిడ్జ్, మధురానగర్ పప్పుల మిల్లు వద్ద డబుల్ లైన్ రైల్వే ఓవర్ బ్రిడ్జ్ తదితరాలపై సమావేశంలో చర్చించారు. తిరువూరు పట్టణంలోని అంతర్గత రహదారుల మరమ్మతుల పనులపైనా చర్చించి, సాంకేతిక అంశాల పరిష్కారానికి తగిన చొరవ చూపాలన్నారు. జగ్గయ్యపేట, నందిగామ పట్టణాలకు తాగునీటి సరఫరాతో వివిధ తాగునీటి పథకాలకు సంబంధించిన మరమ్మతులపైనా దృష్టిపెట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అవసరమైన ప్రతిపాదనలు, డీపీఆర్‌లు రూపొందించాలని గ్రామీణ నీటి సరఫరా అధికారులకు సూచించారు. అదేవిధంగా వెలగలేరు వద్ద హెడ్ రెగ్యులేటరీ గేట్స్ రీప్లేస్‌మెంట్, జి.కొండూరు తారకరామ ఎత్తిపోతల పథకానికి మోటార్లు సమకూర్చే అంశంపైనా ఇరిగేషన్ అధికారులకు సూచనలు చేశారు. సమావేశంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీ నరసింహం, విజయవాడ ఆర్‌డీవో కె.చైతన్య, సీపీవో వై.శ్రీలత, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్‌తో పాటు రైల్వే, ఆర్ అండ్ బీ, జాతీయ రహదారులు, గ్రామీణ నీటిసరఫరా తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# క్రీడల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి.. ఎమ్మెల్యే రాము

● జిల్లాస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పతకాలు గెలుచుకున్న ఫిట్ జోన్ లిఫ్టర్లను అభినందించిన ఎమ్మెల్యే..



**గుడివాడ,జనవరి 2 (వార్తాప్రభ) :** క్రీడారంగ అభివృద్ధికి సీఎం చంద్రబాబు అనేక చర్యలు తీసుకుంటున్నారని, ముఖ్యంగా క్రీడాకారులను ప్రోత్సహించే మంచి ఉద్దేశంతో దేశంలో ఎక్కడా లేనివిధంగా అత్యుత్తమ క్రీడా పాలసీని కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. ఇటీవల మైలవరంలో జరిగిన కృష్ణా జిల్లా స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పతకాలు గెలుచుకున్న లిఫ్టర్లను గురువారం ఉదయం ఏలూరు రోడ్డులోని ఫిట్ జోన్ జిమ్ ఆవరణలో ఎమ్మెల్యే వేనిగండ్ల రాము అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము పవర్ లిఫ్టింగ్ చేస్తూ.. క్రీడాకారులను ఉత్సాహపరిచారు. మాస్టర్స్, సబ్ జూనియర్స్, జూనియర్స్, విభాగాల్లో వివిధ కేటగిరీల్లో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొన్న ఫీట్ జోన్ జిమ్ లిఫ్టర్లు 6బంగారు పతకాలు, నాలుగు రజత పతకాలు, రెండు కాంస్య పతకాలు గెలుచుకున్నట్లు కోచ్ మహమ్మద్ సైదా తెలియజేశారు. తమను ప్రోత్సహిస్తున్న ఎమ్మెల్యే రాముకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో గత ఐదేళ్లుగా క్రీడా రంగం నిర్వీర్యం అయ్యిందని, వైసీపీ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేయడంతోనే ఈ దుస్థితి కలిగిందన్నారు. రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించి, క్రీడాంధ్రప్రదేశ్‌గా రూపొందించే లక్ష్యంతో దేశంలోనే అత్యుత్తమ క్రీడా పాలసీని కూటమి ప్రభుత్వం తీసుకువచ్చినట్లు తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించే క్రీడల్లో పతకాలు సాధించిన రాష్ట్ర క్రీడాకారులకు ప్రోత్సాహకాలను అందించేలా సీఎం చంద్రబాబు చర్యలు తీసుకున్నారని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. పాఠశాలల్లో ప్రాథమిక స్థాయి నుంచే క్రీడలను ప్రోత్సహించే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యుడు డాక్టర్ మాగంటి శ్రీనివాస్, టిడిపి నాయకులు గోకవరపు సునీల్, మహమ్మద్ రఫీ, ఫిట్ జోన్ జిమ్ సభ్యులు, బాడీ బిల్డింగ్, పవర్ లిఫ్టింగ్, వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆశావాద దృక్పథంతో కొత్త సంవత్సరం లోకి... అలరించిన కవి సమ్మేళనం.. ఎంవిజి తదితరులకు సత్కారం..



**గుడివాడ,జనవరి 2 (వార్తాప్రభ) :** నిరాశ నిస్పృహలను వీడి, ఆత్మ విశ్వాసంతో, ఆశా వాద దృక్పథంతో ప్రజలు కొత్త సంవత్సరం లోకి అడుగుపెట్టాలని పట్టణ కవులు తమ కవితల ద్వారా హితవు పలికారు. నూతన ఆంగ్ల సంవత్సరం రోజున బుధవారం రాత్రి సుందరయ్య భవన్ లో పట్టణ కవులు కవి సమ్మేళనాన్ని నిర్వహించారు. సాహితీమిత్రులు, సాహితీ స్రవంతి రెండూ సంయుక్తంగా నిర్వహించిన సభకు ప్రధాన కార్యదర్శి లంక సురేంద్ర బాబు అధ్యక్షత వహించారు. గాయని రూప, అవిర్నేని వెంకటేశ్వర రావు దేశభక్తి గీతాలతో సమ్మేళనాన్ని ప్రారంభించారు. సాహితీ మిత్రులు కన్వీనర్ వసుధ కాలంతో కరచాలనం చేస్తూ ప్రతి ఒక్కరూ కాలంతో పాటు అప్రమత్తులై సాగాలన్నారు. మాల్యాద్రి బిచ్చగాడు అంశం పై ఆలోచనాత్మక కవితను వినిపించారు. డైట్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ ఎం వి జి ఆంజనేయులు ప్రసంగిస్తూ నవ్వు మనిషికి ఆరోగ్య ప్రదాయని అంటూ ఈ ఏడాదంతా నవ్వుతో సంతోషంగా గడపాలంటూ, ఆయన పలు పేరడీ గీతాలను పాడి సభలో నవ్వులను పూయించారు.. కలిమి లేమి మధ్య అంతరాలను తొలగించేలా కొత్త ఏడాది సాగాలని ఆశించారు. సభలో సీపీఎం నాయకులు ఆర్ సి పి. రెడ్డి, సినీ గీత రచయిత జి.మరియ పీటర్, పి వి ఎస్.రాజకుమారి, యలమర్తి కోటేశ్వర రావు, వర్ధమాన కవి ఆముదాలపల్లి గోపి, ఆలూరి విజయకుమార్, రాంబాబు, రజని తమ తమ కవితలను వినిపించి కొత్త సంవత్సరం అందరికీ దేశానికి మేలును చేర్చాలని కాంక్షించారు. చివరగా కవులను సత్కరించారు.

# రాష్ట్రాభివృద్ధికి కలిసి పనిచేద్దాం

**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత పిలుపు**

**అమరావతి,జనవరి 2 (వార్తాప్రభ) :** రాష్ట్రాభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో కలిసి పనిచేద్దామని ఉద్యోగులకు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత పిలుపునిచ్చారు. నూతన సంవత్సరం సందర్భంగా వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో మంత్రి సవితను కలిసి పలు ఉద్యోగ సంఘ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, గాడి తప్పిన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి నడిపించడానికి సీఎం చంద్రబాబునాయుడు రేయింబవళ్లు కృషి చేస్తున్నారన్నారు. జగన్ ప్రభుత్వంలో ఉద్యోగులు తీవ్ర వేధింపులకు గురయ్యారన్నారు. రాజ్యాంగబద్ధంగా రావాల్సిన హక్కులు సైతం అందలేదన్నారు. ఇదేమిటని ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయించి, జైలు పాలు చేశారన్నారు.

# రెండో రోజు కొనసాగిన లయన్స్ ప్రగతి అన్నదాన కార్యక్రమం..




**గుడివాడ,జనవరి 2 (వార్తాప్రభ) :** లయన్స్ క్లబ్ గుడివాడ ప్రగతి ఆధ్వర్యాన మెల్విన్ జోన్స్ జయంతి సందర్భంగా రెండవ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం స్థానిక మెయిన్ రోడ్ లోని పార్కు సమీపం లోని అన్న క్యాంటిన్ లో 300 మందికి ఉచితంగా టోకెన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు శేషగిరిరావు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ వ్యవస్థాపకులు మెల్విన్ జోన్స్ పుట్టినరోజును పురస్కరించుకుని రమారమీ 20 రోజులకు పైగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందుకు క్లబ్ సభ్యులు దాతలు సహకరించాలనీ ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రగతి సెక్రటరీ అన్నే నవీన్, నేతలు ఎం. వీరశేఖర్, పి. నాంచారయ్య, మల్లంపల్లి వెంకట్రావు మరియు కార్యక్రమ దాత అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లికి వందనం పథకాన్ని తక్షణమే అమలు చేయాలి.. ఎస్ఎఫ్ఐ కృష్ణాజిల్లా కమిటీ



**గుడివాడ,జనవరి 2 (వార్తాప్రభ) :** తల్లికి వందనం పథకం ఈ విద్యా సంవత్సరం అమలు చేయబోమని ప్రభుత్వం ప్రకటించడాన్ని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) కృష్ణ జిల్లా కమిటీ ఖండించింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కృష్ణ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఈ ప్రేమ్ కుమార్, ఎస్.సమరం లు ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్నో ఆశలతో కూటమికి ప్రజలు అధికారం ఇచ్చారన్నారు. ప్రభుత్వ నిర్ణయంతో వారికి నిరాశ మిగిలిందన్నారు. ఇంట్లో ఎంత మంది విద్యార్థులు ఉంటే అంత మందికి తల్లికి వందనం కింద ప్రతి యేట రూ.15వేలు చొప్పున ఇస్తామని చెప్పి కూటమి నేతలు ఈ విద్యా సంవత్సరం ఇవ్వలేమని చేతులెత్తయడం దుర్మార్గం అన్నారు. ప్రభుత్వ నిర్ణయంతో దాదాపు 45 లక్షల మంది తల్లులు 83 లక్షల మంది విద్యార్థులు నష్టపోతారని, వారి కుటుంబాలపై ఆర్థిక భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని మార్చుకుని ఈ విద్యా సంవత్సరం నుంచే తల్లికి వందనం పథకాన్ని అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుందన్నారు. లేని పక్షంలో జిల్లా రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు, తల్లిదండ్రులను కలుపుకుని ఆందోళనబాట పడతామని హెచ్చరించారు.

# 6న శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ రాక..



**గుడివాడ,జనవరి 2 (వార్తాప్రభ) :** గుడివాడ రూరల్ మండలం చిన్న ఎరుకపాడులో అష్టలక్ష్మీ ఆలయం 12వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామివారు విచ్చేస్తున్నట్లు ఆలయ ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ బొప్పూడి సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఆలయ ప్రాంగణంలో మీడియాతో మాట్లాడారు. 3వ తేది నుండి 6వ తేది వరకు కార్యక్రమాలు నిర్వహించబడతాయన్నారు. 6వ తేది మహాకుంభాషేకం జరుగుతుందన్నారు. ఉదయం 11గం॥లకు రాగముతో రోగం పోగొట్టే నాథబ్రహ్మ, యోగబ్రహ్మ అవధూత దత్త పీఠాధిపతులు సచ్చిదానంద స్వామివారు హరిప్రియ రాగసాగర నాద చికిత్స కచేరి నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టీలు పొట్లూరి శ్రీనివాసరావు, మేకా వెంకటేశ్వరరావు, నిడుముక్కల గంగాధరరావు, గంటా చంద్రశేఖర్, ఆలమూరి శ్రీరామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్జీవోస్ అసోసియేషన్ నాయకులు మాధవరావు కన్నుమూత



**గుడివాడ,జనవరి 2 (వార్తాప్రభ) :** ఎన్జీవోస్ అసోసియేషన్ నాయకులు, పెదపారుపూడి మండల పరిషత్ కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గుంజా మాధవరావు కన్నుమూశారు. తిరుపతి వెళ్ళిన ఆయన తిరిగి గుడివాడకు వస్తుండగా కావలి వద్ద గుండెపోటు రావడంతో ఆసుపత్రికి తరలించేలోగా ఈ సంఘటన జరిగింది. ఆయన స్వగ్రామమైన గుడివాడ రూరల్ మండలం కాసిపూడి గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. మాధవరావు మృతి పట్ల ఏపిఎన్జీవో కృష్ణాజిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ షేక్ ఫరీద్‌భాషా, గుడివాడ తాలుకా ఎన్జీవో యూనిట్ అధ్యక్షులు కెపిరావు, కార్యదర్శి గోగులమూడి రాజేంద్రప్రసాద్ తదితరులు సంతాపం తెలిపారు.

# మున్సిపల్ అధికారులను సత్కరించిన షాప్స్ అసోసియేషన్ సభ్యులు..



**గుడివాడ,జనవరి 2 (వార్తాప్రభ) :** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు, అసిస్టెంట్ కమీషనర్ శ్రీనివాస్ లను గురువారం ఉదయం మున్సిపల్ షాప్స్ అసోసియేషన్ నేతలు సత్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు కెడివిఎన్ శ్రీనివాస్, సయ్యద్ గఫార్, కృష్ణా, కొత్త సుబ్బారావు పలు షాపుల యజమానులు తదితరు లు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కమీషనర్, అసిస్టెంట్ కమీషనర్లు మాట్లాడుతూ షాపుల యజమానులు ప్రతినెలా అద్దెను సక్రమంగా చెల్లించి పురపాలక సంఘం అభివృద్ధికి తమవంతు సహకారాలను అందించాలని పేర్కొన్నారు. అద్దెలు సకాలంలో చెల్లిం చినట్లయితే పట్టణాభివృద్ధికి ఆ నిధులు ఎంతగానో తోడ్పడతాయని ప్రజా సంక్షేమానికి దోహదం చేసిన వారవుతారని తెలిపారు.

# మానవతా సేవా సంస్థ గుడివాడ శాఖ ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్ క్లాసులు..

● విద్యార్థులకు ప్రశంసపత్రంలు, విద్య ప్రోత్సాహక పారితోషకములు పంపిణీ..



**గుడివాడ,జనవరి 2 (వార్తాప్రభ) :** గురువారం గీతా మందిరం ప్రక్కన ఉన్న గర్ల్స్ హై స్కూల్ నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమామహేశ్వర రావుల మరియు మానవతా సంస్థ విద్యకమిటీ డైరెక్టర్ ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్ క్లాసులు నిర్వహించారు. విద్యార్థులకు భవిష్యత్తులో నేర్చుకుపోయే కోర్సులకు సంబంధించి అలాగే ఇంటర్ మరియు డిప్లొమా కోర్సులు ఎంపిక చేసుకునే విధానం గురించి ఉమ్మడి కృష్ణాజిల్లా అధ్యక్షురాలు దండమూడి జయలక్ష్మి విద్యార్థులకు బోధించారు. సమాజం పట్ల ఈ జనరేషన్ స్పందించవలసిన అంశాల పైన కెరీర్ గైడెన్స్ డైరెక్టర్ మరియు మానవతా సంస్థ ఉపాధ్యక్షులు దండమూడి సీతారామస్వామి ప్రసంగించారు. అలాగే మానవతసంస్థ ఈ.సి. నెంబరు ఘంటసాల రామకృష్ణ, మానవతా చైర్మన్ పిన్నమనేని వేణుగోపాలరావులు విద్యార్థినులనుఉద్దేశించి ప్రసంగించారు. ఇంకా మానవతా సభ్యులు మెరుగు మాల బ్రహ్మయ్య, బచ్చు రాధాకృష్ణ లు పాల్గొన్నారు. పది మరియు తొమ్మిది తరగతుల విద్యార్థులకు ప్రథమ మరియు ద్వితీయ ర్యాంకులు వచ్చిన వారికి 500 రూపాయలు మరియు 300 రూపాయలు విద్య ప్రోత్సాహక పారితోషము మరియు సర్టిఫికెట్లను మానవతా సంస్థ మెమొంటోలను ప్రధాన ఉపాధ్యాయులు ఉమామహేశ్వరరావు చేత మరియు సంస్థ చైర్మన్ ఉమ్మడి కృష్ణాజిల్లా అధ్యక్షురాలు జయలక్ష్మి చేతుల మీదుగా అందజేశారు.

# విద్యార్థులను ఆకట్టుకున్న సైన్స్ ప్రదర్శన

● జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కంచడానికి చెందిన ప్రధానోపాధ్యాయులు నాగ మల్లేశ్వరరావు తయారు చేసిన ఎగ్జిబిట్ స్మార్ట్ డివైస్ టు స్టాప్ సూసైడ్ జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికైన సందర్భంగా అభినందనలు..




**గుడివాడ,జనవరి 2 (వార్తాప్రభ) :** స్థానిక మాంటిస్సోరి పాఠశాలలో గురువారం నిర్వహించిన సైన్స్ ప్రదర్శన విద్యార్థులను విపరీతంగా ఆకట్టుకుంది. ఈ సైన్స్ ప్రదర్శనకు జిల్లాలోని పలు పాఠశాలల విద్యార్థులు తమ ప్రదర్శనలను ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ ఛైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, ఆర్డీవో బాలసుబ్రహ్మణ్యం, డివైఇవో పద్మారాణి తదితరులతో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా సైన్స్ అధికారి మహమ్మద్ జాకీర్ అహ్మద్, సభా సమన్వయకర్త ఎమ్మెస్వీ సత్యనారాయణబాబు, కృష్ణాజిల్లా లోని మొత్తం 25 మండలాల ఎంఇవోలు, విద్యార్థులు సబ్జెక్టు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. మాంటిస్సోరి పాఠశాలల ఏకెటిఎం పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ప్రదర్శన విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు.

# వాసవీ వనితల న్యూఇయర్ వేడుకలు



**గుడివాడ,జనవరి 2 (వార్తాప్రభ) :** వాసవీ వనితా విదర్భపురి క్లబ్ ఆధ్వర్యాన న్యూఇయర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అందులలకు దుస్తులు, ఆహార పదార్థాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవీ వనితా పూర్వాధ్యక్షురాలు చీదెళ్ళ లక్ష్మీ, అధ్యక్షురాలు చలువాది లక్ష్మీసురేఖ, నేతలు తాతా రజని, రవ్వా గిరిజ, కటకం శ్రీమహాలక్ష్మీ, రవ్వా శాంతి, తాతా పద్మలత, జిల్లా సుధారాణి, గోకవరపు రోహిణి తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో రక్తదానంపై అవగాహన..



**గుడివాడ,జనవరి 2 (వార్తాప్రభ) :** గురువారం స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల ఇండియన్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు రక్త దానం యొక్క ప్రాముఖ్యత మీద అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు, రక్త ధాత ప్రాణ ధాత అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ కార్యదర్శి కృష్ణా జిల్లా బ్రాంచి శంకర్నాథ్ బవిరి, మరియు రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త హరికృష్ణ లు విద్యార్థులలో రక్తదానం చేయడానికి ఉత్సాహాన్ని నింపారు. రక్తదానం చేయటానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ చిట్టూరి రవీంద్ర బాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ రక్త దానం చేయడం వల్ల చాలామంది ప్రాణాలను నిలబెట్ట వచ్చు మరియు ప్రాణధాత గా నిలుస్తారు అని విద్యార్థులకు సూచనలను ఇచ్చారు. అలాగే రెడ్ క్రాస్ చేసే వివిధ రకాల సేవలను కొనియాడారు. రెడ్ క్రాస్ మానవత్వం, సమానత్వం, స్వతంత్రం, సేవా, ఏకత్వం అనే సూత్రాల పై పనిచేస్తుందని వివరించారు.. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అలియా బేగం, అధ్యాపకులు, ఏ.ఓ. బాలాజీ, ఎన్ఎస్–ఎస్ కో–ఆర్డినేటర్ జీవన్, శ్రీనివాస్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కొమ్మారెడ్డి హైస్కూల్ నందు ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు..



**కృత్తివెన్ను,జనవరి 2 (వార్తాప్రభ) :** స్థానిక కొమ్మారెడ్డి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు సంక్రాంతి పండుగ సందర్భంగా, గురువారం నాడు పాఠశాల ఆవరణలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎనిమిదో తరగతి నుంచి పదవ తరగతి వరకు చదివే 69 మంది విద్యార్థులు చక్కగా అందమైన ముగ్గులు వేసి వాటికి రంగులు దిద్దారు. గతనెల 31 న నాడు ఆరు నుంచి ఏడవ తరగతి వరకు చదివే 65 మంది విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ మాట్లాడుతూ ముగ్గులు వేయడం వాటికి రంగుల దద్దడం మన భారతీయ సంస్కృతిలో ఒక భాగమని మన సంస్కృతిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని విద్యార్థులు సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి సంవత్సరం ఈ ముగ్గుల పోటీలను నిర్వహిస్తూ మన సంస్కృతి సంప్రదాయాలపై అవగాహన కలిగిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ స్కూల్ సెక్రటరీ కరస్పాండెంట్ కె ఎస్ వి జి శోభ స్కూల్ హెడ్మాస్టర్ ఎన్. శ్రీనివాసరావు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు కె .శ్రీనివాసరావు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు....

# అక్రమ మద్యం సీసాలను పట్టివేత




**కృత్తివెన్ను,జనవరి 2 (వార్తాప్రభ) :** కృష్ణ జిల్లా ఎస్పి ఆర్ గంగాధర్ రావు ఆదేశాలు మేరకు, మచిలీపట్నం డి.ఎస్.పి అబ్దుల్ సుభాని ,పెడన సీఐ కె నాగేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో, కృతివెన్ను ఎస్ ఐ ఏ పైడిబాబు పోలీస్ సిబ్బంది ఉదయం 9గంటల సమయంలో కొమ్మళ్ళపూడి రోడ్డు పై వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక వ్యక్తి వద్ద 20 మద్యం బాటల్స్ వాటి విలువ 2490 గల వాటిని అతను అమ్ముతుండగా కేసు నమోదు చేయటం జరిగింది అని కృత్తివెన్ను ఎస్ఐ ఏ. పైడి బాబు తెలియజేశారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188